# వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

ఆదివారం 5, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు


## మన ఊరు - మన బడి పనులపై కలెక్టర్ సమీక్ష



2లో...

# తప్పని.. ఫ్రీజింగ్

## నిధులున్నా నిష్పప్రయోజనమే

- నిధుల విత్‌డ్రాకు తప్పని ఫ్రీజింగ్
- లబోధిబో మంటున్న సర్పంచ్‌లు



**ప్రభాతవార్త, ప్రతినిధి వరంగల్ :** అప్పులుచేసి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టిన సర్పంచ్‌లకు ఫ్రీజింగ్ సమస్య వెంటాడుతూనే ఉంది. నిధులున్నా నిష్పప్రయోజనంగా మారడంతో నిధుల విత్‌డ్రాకు ఫ్రీజింగ్ సమస్య కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ప్రభుత్వం పల్లె సీమలను మరింత బలోపేతం చేసేందుకు మౌళిక సదుపాయాల కల్పన నిమిత్తం గత కొంతకాలంగా ప్రభుత్వం నిధులు దండిగా విడుదల చేస్తుంది. కొండంత ఆశయంతో గ్రామాలలో మౌళిక సదుపాయాల నిమిత్తం చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు డ్రా చేసుకోకుండా ర్రా ప్రభుత్వం స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, 15వ ఆర్థిక సంఘం గ్రాండ్‌లకు ఫ్రీజింగ్ చేసింది. ఫలితంగా అభివృద్ధి పనులకు సంబందించిన చెక్కులు విత్‌డ్రా చేసుకోకుండా పోవడంతో అప్పు.. సప్పు చేసి అభివృద్ధి పనులు చేసిన సర్పంచ్‌లు నెత్తి నోరు బాధుకుంటున్నారు.

2 లో..

# జన జాతర



- నాలుగు రోజుల పాటు అంగరంగవైభవంగా పండుగ
- పొరుగు రాష్ట్రాలే కాకుండా దేశ విదేశాల భక్తులు
- పూజలు చేసి గద్దెల నుండి దేవతల తరలింపు
- ఈ రోజంతా మేడారం కన్నెపెళ్ళి కొండాయి
- పూనుగొండ్లలో పూజారులు పండుగ
- గద్దె నుండి కన్నెపెళ్ళి గుడికి చేరిన సారలమ్మ

**తాడ్వాయి, ప్రభాతవార్త :** భక్తులు కోరిన కోరకలు తీర్చే సమ్మక్క సారలమ్మ దేవతలు వరాలు కురిపించి తిరిగి శనివారం రోజున సాయంత్రం 6.30 గంటలకు గమ్యస్నానాలకు చేరుకున్నారు. సమ్మక్క పూజారులు, అటు సారలమ్మ పూజారులు గుడి నుండి గద్దెలకు చేరుకుని డోలు వాయిద్యాల నడుమ గద్దెల వద్ద పూజలు చేసి సమ్మక్క సారలమ్మ గోవిందరాజు, పగిడిద్దరాజులను గమ్యస్థానాలకు తరలించారు. మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా మినీ మేడారం పండుగను నిర్వహించారు.

2 లో..



# ఆటో బోల్తా .. ఒకరు మృతి

## ఆరుగురికి గాయాలు

- విద్యుత్ స్థంబాన్ని ఢీకొని బోల్తా పడిన ఆటో
- ఇద్దరు మహిళా కూలీల పరిస్థితి విషమం
- మొద్దులగూడెం నుండి మేడారానికి పయనం
- నార్లాపురం జంక్షన్ వద్ద జరిగిన దుర్ఘటన
- క్షతగాత్రులను ములుగు ఆసుపత్రికి తరలింపు
- క్షతగాత్రులకు సేవలందించిన తాడ్వాయి పోలీసు అధికారులు

2లో...

తాడ్వాయి, ప్రభాతవార్త : పొట్ట కూటి కోసం కూలీ నాలీ చేసుకుంటూ కుటుంబాలకు వెళ్లదీస్తున్న మహిళలు దురదుష్టవశాత్తు ఆటో బోల్తా పడిన దుర్ఘటనలో తీవ్రంగా గాయపడ్డారు. నాట్లు వేసే కూలీలను మొద్దులగూడెం నుండి మేడారానికి వెళ్తున్న ఆట్లో నార్లాపురం క్రాస్ రోడ్డు వద్ద బోల్తా పడిన ఘటన శనివారం ఉదయం జరిగింది.



# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

- ఇంటింటికి పక్కా ఇల్లు కట్టిస్తాం
- రాష్ట్రంలో బెల్టుషాపులు లేకుండా చేస్తాం
- వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు షర్మిల

**వరంగల్- ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రజల పక్షాన నిలబడి సమస్యలను ఎత్తి చూపుతూ దాడులు చేస్తారని వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. ప్రజాప్రస్థానం పాదయాత్రలో భాగంగా 226వ రోజు పాదయాత్రను ప్రారంభించే ముందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలనే కదా మేము చూపామన్నారు. ఎమ్మెల్యేలపై చేసిన ఆరోపణలు ప్రజలు చెప్పినవే అన్నారు. మంత్రి సొంత ఊరు పర్వతగిరి కాబట్టి అభివృద్ధి చేయలేదని నిలదీశామన్నారు.

2 లో..



# తప్పని ఫ్రీజింగ్

(మొదటి పేజీ తరువాయి..)

ఇదిలా ఉండగా గ్రామపంచాయతీ జనరల్ ఫండ్ నిధులలో జమ చేసిన ఇంటి పన్ను, వాటర్ ట్యాక్స్ పన్నుల పేరిట వసూలు చేసిన డబ్బులను జమ చేసి తిరిగి విత్‌డ్రా చేసుకోవడానికి మాత్రమే అనుమతించారు. ఇవి కూడా సిబ్బంది వేతనాలకు సైతం సరిపోని దుస్థితి నెలకొనడంతో సర్పంచ్‌లు అప్పు .. సప్పు చేసి ఇబ్బందికి వేతనాలు చెల్లించాల్సిన దుస్థితి నెలకొన్నది. ఇటీవల ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం గ్రాండ్‌ల క్రింద నిధులు విడుదల చేస్తే రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎస్‌ఎఫ్‌సీ, జనరల్ ఫండ్ కింద జనరేట్ చేసిన చెక్కులను దారి మళ్ళించి నిధులు విత్‌డ్రా చేయించారు. ప్రతి నెల గ్రామపంచాయతీలో విద్యుత్‌ను వినియోగించుకున్నందుకు వచ్చే వేలాది రూపాయల బిల్లులను సైతం 15వ ఆర్థిక సంఘం గ్రాండ్ నుండి ప్రభుత్వం నిధులు దారి మళ్ళించడంతో 15వ ఆర్థిక సంఘం ఖజానా పూర్తిగా ఖాళీ అయ్యింది. గత కొన్ని రోజులుగా కొన్ని గ్రామపంచాయతీల్లో ఎస్‌ఎఫ్‌సీ, 15వ ఆర్థిక సంఘం గ్రాండ్‌లలో నిధులు నిల్వ ఉన్నట్లు ఆన్‌లైన్‌లో గణంకాలు కనపడుతున్నా ప్రభుత్వం ఫ్రీజింగ్ చేయడంతో నిధులుండి విత్‌డ్రా చేసుకోలేని పరిస్థితి దాపురించడంతో సర్పంచ్‌లు ఉక్కిరి బిక్కిరికి గురవుతున్నారు. ఇదిలా ఉండగా కేవలం జనరల్ ఫండ్ యొక్క నిధులను మాత్రమే వినియోగించుకునే అవకాశం మాత్రమే ఉండడంతో సిబ్బంది జీతాలు చెల్లించలేక ఒకవైపు .. చేసిన పనులకు బిల్లులు చెల్లించలేక మరోవైపు సర్పంచ్‌లు అప్పుల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీకు గల ఎస్‌ఎఫ్‌సీ, 15వ ఆర్థిక సంఘం గ్రాంట్‌లపై చేసిన నిధులు విత్‌డ్రా చేసుకునేలా ఫ్రీజింగ్ ఎత్తివేసి గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లింపులు జరిగేలా ప్రభుత్వం ట్రెజరీ కార్యాలయాలకు మార్గదర్శకాలు జారీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రభుత్వం నుండి నెలవారీగా గతంలో ఎలా అయితే విడుదల చేసిందో అదేతరహాలో ప్రభుత్వం నిధులను విడుదల చేసి గ్రామాల అభివృద్ధి చేయూతనివ్వాలని, పలు గ్రామాల సర్పంచ్‌లు వాపోతున్నారు.

# మన ఊరు - మన బడి బస్తీ పనులపై కలెక్టర్ సమీక్షా

(మొదటి పేజీ తరువాయి..)

**నర్సంపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

మన ఊరు మనబడి బస్తీ పనుల పురోగతిపై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పి.గోపి, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గోపి మాట్లాడుతూ మన ఊరు మన బడి కార్యక్రమానికి సంబంధించిన పనుల పురోగతిని గూర్చి సంబంధిత అధికారులను వివరణ కోరగా నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఎస్ఎంసీ క్రింద పీఎస్, యూపీఎస్ అండ్ హెచ్ఎస్ మొత్తం 104 స్కూల్స్‌ను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇందులో దాదపు 50 స్కూల్స్‌లో అభివృద్ధి పనులు పూర్తియినట్టు మిగిలిన స్కూల్స్ లో పనులు వేగవంతంగా జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో కేటాయించబడ్డ నిధులను డ్రింకింగ్ వాటర్ కిచెన్ షెడ్అండ్‌టాయిలెట్స్ పెసిలిటీస్ కొరకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా ఎంఎన్ఆర్ఈజీఎస్ క్రింద మొత్తం 94 స్కూల్స్‌ను ఎంపిక చేయగా అందులో 20 శాతం స్కూల్‌లో మాత్రమే పనులు పూర్తవ్వగా మిగతా స్కూల్స్ లో పనులు జరుగుతున్నట్టుగా తెలిపారు. పనుల్లో ఎలాంటి జాప్యం వహించొద్దని, నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ఎస్ఎంసీ అండ్ ఎంఎన్ఆర్ఈజీఎస్ నిధులు మొత్తం కలిపి 36 కోట్ల, 30లక్షల, 40వేల రూపాయలు పాఠశాలల అభివృద్ధి కోసం మంజూరైనందున ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగ పర్చుకొని మన గ్రామాలలో ప్రభుత్వ



పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. మన బాల్యంలో విద్యాబుద్ధులు నేర్చుకున్న విద్యాలయాలను అభివృద్ధి పరుచుకోవడం మన బాధ్యతగా భావించాలని అన్నారు. మరో నెల రోజుల్లో పెండింగ్ పనులను పూర్తి చేసి, ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని, సకాలంలో పనులను పూర్తి చేసిన గ్రామాలలోని పాఠశాలలకు ప్రోత్సహకంగా అదనంగా సీఎస్ఆర్ నిధులను మంజూరు చేయించి మరింత అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం వచ్చేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి, అడిషనల్ కలెక్టర్ అశ్విని, తానాజీ, జడ్పి వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, అన్ని మండలాల ఎంపిపిలు, జడ్పిటిసిలు జిల్లా విద్యాధికారి వాసంతి, ఏంఇవోలు ఎంపిడివోలు పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సెలెక్టెడ్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్, కాంట్రాక్టర్ ఏజెన్సీస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో బోల్తా ... ఒకరు మృతి

(మొదటి పేజీ తరువాయి..)

ప్రయాణికుల కథనం ప్రకారం .. పసరా సమీపంలోని మొద్దులగూడెం గ్రామానికి చెందిన 18 మంది మహిళా కూలీలో ఆటోలు మిరపకోత, వరినాట్లు వేసేందుకు నార్లాపురం, మేడారంలో పనుల కోసం ఉదయమే బయలుదేరారు. పసరా దాటి నార్లాపురం జంక్షన్ వద్దకు చేరుకుంది. ఎదురుగా మేడారం నుండి మరో వాహనం రావడంతో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోగా కూలీలతో ఉన్న ఆటో రోడ్డు పక్కకు ఆపాడు. అదుపు తప్పిన ఆటో ఎదురుగా ఉన్నటువంటి కరెంటు స్థంబానికి ఢీ కొని పల్టీకొట్టింది. డ్రైవర్ పక్కనే కూర్చున్న మహిళా మహిళా రోడ్డుపై పడింది. తలకు తీవ్రమైన గాయాలు తగిలి అక్కడిక్కడే మృతిచెందింది. మరొక ఆరుగురు తీవ్ర గాయాలు అయ్యాయి. చుట్టూ పక్కల ఇండ్లలోని వారంతా ఆటో బోల్తా పడిన సంఘటన దగ్గరికి చేరుకుని పరిశీలించారు. ఆటోలో నుండి కిందపడి స్పృహ కోల్పోయిన మహిళలను పరిశీలించగా మృతిచెందిందని అన్నారు. ఆటోలో గల మిగతా వారిలో ఆరుగురు తీవ్రంగా గాయాలు అవ్వగా .. ఇందులో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. క్షతగాత్రులను అంబులెన్స్‌లో ములుగు ఆసుపత్రికి తరలించారు.



**సేవలందించిన నార్లాపురం గ్రామస్తులు..:** ఆటో బోల్తా పడిన సంఘటనలో గాయపడిన క్షతగాత్రులకు సేవలందించారు. గ్రామ సర్పంచ్ సిద్దబోయిన చిన్నక్క తనయుడు శివరాజు, ఉపాధ్యాయుడు వెట్టి సారయ్య, శ్రీనివాస్, రాజు, జాడి ప్రశాంత్, శ్రీకాంత్‌రెడ్డి, మరికొందరు క్షతగాత్రులకు త్రాగునీటిని అందించారు. గాయపడిన మహిళా కూలీలకు చేదోడు వాదోడుగా నిలిచారు. వెంటనే అంబులెన్స్ ద్వారా ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సంఘటన వద్దకు చాలా మంది చేరుకుని పరామర్శించారు. ఏ తల్లి కన్న బిడ్డలో ఇక్కడ ప్రాణాపాయం నుండి



తప్పించుకుని బయట పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.

**శోకసంద్రంగా మొద్దులగూడెం :** పసరా సమీపంలోని మొద్దులగూడెం శోకసంద్రంగా మునిగింది. కూలీ పనుల కోసం వెళ్తున్న గ్రామంలోని మహిళలు ఆటో బోల్తా పడడంతో ఆ విషయం తెలుసుకుని మొద్దుగూడెం గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. కూలీ పనులు చేసుకుని పొట్ట పోసుకుని జీవించే వీళ్ళు ఆటో బోల్తా ఒక్కరు మృతిచెందడం .. మిగతా వాళ్ళు తీవ్రంగా గాయపడడం, వారిలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో కన్నీటిపర్యంత మయ్యారు. లబోదిబోమని గుండెలు బాధుకుని ఏడ్చసాగారు.

**క్షతగాత్రులను పరామర్శించిన తాడ్వాయి పోలీసు అధికారులు ..:** ఆటో బోల్తా పడిన సంఘటన విషయం తెలియగానే మేడారంలో విధులు నిర్వహిస్తున్న తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వర్‌రావు, ములుగు సీసీపీఐ రవీందర్ తమ బలగాలతో నార్లాపురం క్రాస్ వద్దకు చేరుకున్నారు. ప్రమాదం వాటిల్లుటకు కారణాలను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులను పరామర్శించారు. తీవ్రంగా గాయపడిన వారికి సహాయ సేవలను అందించుటకు తగిన కృషి చేశారు. కూలీల ఆటో బోల్తా పడడం చాలా బాధకరమని అన్నారు.



# జన జాతర

(మొదటి పేజీ తరువాయి..)



లక్షలాది మంది భక్తులు తెలంగాణ జిల్లాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి దేశ విదేశాల నుండి వాహనాలలో తరలి వచ్చారు. దేవతలను దర్శించుకుని మొక్కులు సమర్పించుకున్నారు. బుధ, గురు, శుక్ర మూడు రోజుల పాటు భక్తులు సందర్శించి మొక్కులు చెల్లించారు. అట్ట హాసంగా జరిగిన జాతరకు లక్షలాది మంది భక్తులు మేదారం సందర్శించారు. దేవతల దర్శనానికి ముందుగా జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసి నూతన వస్త్రాలను అలంకరించుకుని గద్దెల వద్దకు చేరుకుని సమ్మక్క సారలమ్మల మొక్కులు చెల్లించారు. వీరెసారెలను సమర్పించి నిలువెత్తు బంగారాన్ని సమర్పించారు. మహాజాతర అనంతరం ఆరు నెలలకు జరిగిన మినీ జాతర పండుగను పూజారులు అత్యంత వైభవంగా నిర్వహించడం మేడారం జాతర పరిసరాలన్ని భక్తులతో నిండిపోయింది. జాతర పరిసరాలల్లో జనసంద్రంగా మారింది. శనివారం వన ప్రవేశంలో భాగంగా మేడారంలోని సమ్మక్క ఆలయం, కన్నెపెల్లి సారలమ్మ ఆలయం, కొండాయిలోని గోవిందరాజు ఆలయం, పైనుగొండ్లలోని పగిడిద్దరాజు ఆలయ, దేవతలను పూజించే పూజారులు గమ్య స్థానాలకు చేర్చారు. ఈ కార్యక్రమంలో పూజారులు సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు, సిద్దబోయిన అరుణ్‌కుమార్, సిద్దబోయిన అనిల్, మునేందర్, కొక్కెర కృష్ణ, సిద్దబోయిన సురేందర్, సిద్దబోయిన సమ్మక్క, వట్టం సమ్మక్క, అభ్యుదయ సంఘం నాయకులు బోజారావు, జనార్దన్, కొక్కెర వెంకటేశ్వర్లు, కొక్కెర శ్రీనివాస్, దశరథం, కొక్కెర రమేష్, దోబే నర్సింహారావు, సిద్దబోయిన వంశానికి చెందిన మహిళలు సిద్దబోయిన భారతమ్మ, సిద్దబోయిన లక్ష్మి, శాంత, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

(మొదటి పేజీ తరువాయి..)

నిధులు లేక సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకుంటున్నా విషయం ప్రజలకు ఎత్తిచెప్పారు. తమ తప్పులు ఎత్తి చూపినప్పటికే దాడులకు పాల్పడ్డారని వారు తెలిపారు. అనంతరం ఆమె పాదయాత్రను ప్రారంభించారు. పర్వతగిరి మండలం చౌటపల్లి గ్రామం నుంచి నేరుగా తన పాదయాత్రను ప్రారంభించారు. పరకాల నియోజకవర్గం సంగెం మండలం తీగరాజుపల్లి కాపుల కనపర్తి గ్రామాల్లో ప్రజలతో ముచ్చటించారు. తెలంగాణలో నియోజకవర్గానికి కేసీఆర్ న్యాయం చేయలేదని ధ్వజమెత్తారు. ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. దళితబంధును తన అనుచరుల బంధుగా మార్చుకున్నారు. రుణమాఫీ చేయకుండా రైతులను అప్పుల ఊబిలోకి నెట్టారు. మాపై దాడులు చేస్తే మూల్యం చెల్లించక తప్పదు. టీఆర్ఎస్ నాయకులు ఒల్లు దగ్గర పెట్టుకొండి నిజాలు బయటికి మాట్లాడితే తప్పుకాదు కదా అన్నారు. వైఎస్ఆర్ బిడ్డను దాడులకు బయపడే వ్యక్తిని కాదన్నారు.

**వైఎస్ఆర్ పాలన అందిస్తా.... :** ప్రతి గ్రామంలో వైఎస్ఆర్ హయాంలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారు. రుణమాఫీ మొత్తం ఒకేసారి చేశారు ఇంటికి కార్పొరేట్ వైద్యాన్ని అందించిన వైఎస్ఆర్ పాలనను నన్ను ఆశీర్వదిస్తే తిరిగి అందిస్తానన్నారు. రైతులకు 24 గంటల విద్యుత్‌తో పాటు రుణమాఫీ చేస్తానన్నారు. సబ్సిడీపై ఎరువులను అందిస్తానన్నారు. ఫీజు రియంబర్స్‌నందించి విద్యకు చేయూతనందిస్తామన్నారు. రాజన్న బిడ్డగా నన్ను ఆశీర్వదించండి అంటూ తన యాత్రను కొనసాగించారు. ప్రతి గ్రామంలో ప్రజలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పెద్ద ఎత్తున బందో బస్తును ఏర్పాటు చేశారు. నీలం రమేష్, నాడెం శాంతికుమార్, స్వప్నరెడ్డి, కవిత, చైతన్యరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.



# విద్యార్థినీలకు స్టడీ మెటీరియల్ పంపిణి

చెన్నారావుపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త
స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల గురుకులంలో విద్యార్థినీలకు స్టడీమెటీరియల్‌ను అందించారు. గురుకులంలో పదో తరగతి, ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు వీడ్కోల సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న గురుకులం ప్రథమ మాజీ ప్రిన్సిపాల్ అంజిరెడ్డి, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పేద విద్యార్థులను చదువుల్లో ప్రోత్సహించేందుకు గాను తనవంతు సహకారంగా పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు చదువులపైన దృష్టి పెట్టాలన్నారు. కోవిడ్ పరిస్థితులు లేనందున విద్యార్థినీలు సమయాన్ని వృదా చేయకుండా లక్ష్యం వైపు అడుగులు వేయాలన్నారు. ఈ స్టడీ మెటీరియల్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ అవార్డు గ్రహీత ఉత్తమ ఉపాధ్యాయులు వేణుతో



పాటు పాఠశాల ప్రత్యేకాధికారిని మెట్టుపెల్లి జ్యోతి, ఉపాధ్యాయులు సబిత, రాజ్యలక్ష్మి, సంధ్య, మంజుల, తేజస్విని, షాహీనా, సరస్వతి, కమలమ్మ, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# టీటీయు జేపీసీ ఆధ్వర్యంలో ధర్నా

## పీవోకు వినతిపత్రం అందజేత

ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త:
ట్రైబల్ టీచర్ యూనియన్ జేపీసీ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా టీటీయు జేపీసీ పిలుపు మేరకు స్థానిక ఆకులవారి ఘన్ పూర్ నుంచి ఐటీడీఏ కార్యలయం వరకు ధర్నా నిర్వహించి ఏపీవో వసంత రావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమానికి తుడుం దెబ్బ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు యట్టి ప్రకాష్ హాజరై మాట్లాడుతూ జీవో నెంబర్ 3 ఆదివాసీ ఉద్యోగులకు,నిరుద్యోగులకు ఉద్యోగ వరంగా గుండె కాయ లాంటిందన్నారు. తెలంగాణ



ప్రభుత్వం నిర్వహిస్తున్న అసెంబ్లీ సమావేశాలలో జీవో నెంబర్ 3 అమలుపై బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో ఉన్నటువంటి ఉద్యోగులు, విద్యార్థులు, నిరుద్యోగులు ప్రతి ఒక్కరు. ఈ జేపీసీ ఆధ్వర్యంలో చేసే ఉద్యమంలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని ఏపీవోకు అందజేశారు. షెడ్యూల్డ్ ఏరియాలో షెడ్యూల్డ్ ట్రైబల్స్ కు మాత్రమే ఉద్యోగవకాశాలు, పదోన్నతులు కల్పించాలి. ఉపాధ్యాయ మరియు ఉద్యోగ బదిలీలు ఏజెన్సీ మైదాన ప్రాంతాలుగా నిర్వహించాలి. గిరిజన సంక్షేమశాఖలో ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించాలి. మైదాన ప్రాంతాలలో ఎస్టీ ఉపాధ్యాయులకు నూతన జిల్లాల్లో నూతన మెరిట్ కమ్ రోస్టర్‌తో పదోన్నతులు కల్పించాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఏజెన్సీ ప్రాంతంలో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులపై న్యాయసమ్మతమైన నిర్ణయం తీసుకొని న్యాయం చేయాలని ట్రైబల్ టీచర్స్ యూనియన్ జేపీసీ తరపున కోరారు. ఈ కార్యక్రమంలో ఏటిఏ టీఎస్, టీటీఎఫ్, టిఎస్ ఎటిఎటిఎఫ్, టిఎస్ టిటిఎఫ్ సంఘాల నాయకులు లక్ష్మణ్‌నాయక్, సాంబశివరావు, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బోజర్వు కాంగ్రెస్ అధ్యక్షుడిగా బిక్షపతి



చెన్నారావుపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త
మండలంలోని బోజర్వు కాంగ్రెస్ గ్రామ పార్టీ నూతన అధ్యక్షుడిగా రాదారపు బిక్షపతి నియమితులయ్యారు. ఈ మేరకు ఏటిసిసి సభ్యులు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో నూతన కమిటిని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. ఉపాధ్యక్షులుగా చాగంటి మహేందర్, ప్రధాన కార్యదర్శిగా బండబోయిన రాజు, కార్యదర్శిగా నూకల సారయ్య, కోశాధికారిగా మిరాల నర్సయ్య ఎన్నిక కాగా సభ్యులుగా దూదయ్య, మారయ్య, చిన్న వెంకన్న, నూతన రవి, బండి సంపత్‌లు ఉన్నారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఇంద్రసేనారెడ్డి, ఉపసర్పంచ్ సతీష్, ఐలయ్య, సాంబరాజు, శ్రీశైలం, ఆగయ్యరమేష్, మల్లయ్య, కటయ్య తదితరులు ఉన్నారు.

# సన్‌రైజ్ స్కూల్‌లో ఘనంగా లీఫ్ ఫెస్టివల్

ములుగు టౌన్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



జిల్లా కేంద్రంలోని సన్‌రైజర్స్ హైస్కూల్లో లీఫ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ సృజనాత్మకతను ఉపయోగించి ఆకులతో వివిధ రకాల ఆకృతులను తయారు చేయగా ఈ సందర్భంగా పాఠశాల కరస్పాడెంట్ పెట్టెం రాజు మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆలోచనలు చేసి వారి భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం టీచర్లు వినోద్, రుబీనా ఆధ్వర్యంలో నిర్వహించగా వైస్ ప్రిన్సిపాల్ బలుగూరి జనార్దన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# నివాళ్ళు అర్పించిన జడ్పిటీసీ ఝాన్సీలక్ష్మీ

గార్ల, ఫిబ్రవరి4 ప్రభాతవార్త:
మహబూబాబాద్ జిల్లా దోర్నకల్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాన్యుపాట్ని మాత్యమూర్తి పార్థివదేహాన్ని గార్లమండల జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ సందర్శించి ఘనంగా నివాళ్ళు అర్పించారు. శనివారం అనారోగ్యంతో మృతిచెందిన బిఆర్ఎస్ దోర్నకల్ మండల నాయకులు మాన్యుపాట్ని తల్లి ఇమ్రావ్‌దేవి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢసానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు, తదితరులు తమవెంట ఉన్నారు.

# పంచాయితీ అభివృద్ధిపై వివక్షత చూపడం సరికాదు

గార్ల, ఫిబ్రవరి4 ప్రభాతవార్త:



ప్రతివక్ష పంచాయితీగా అభివర్ణించుకుంటు అధికారపక్ష పార్టీ మద్దివంచ పంచాయితీ అభివృద్ధిపై వివక్షత చూపడం సరికాదని సర్పంచ్ కుషిని బాబురావు అన్నారు. వివక్షత చూపక పంచాయితీకి రావల్సిన నిధులు మంజూరు చేయాలని కోరుతూ శనివారం ఉపసర్పంచ్, నాయకులతో కలిసి ఎంపిడిఓ రవీందర్‌కు వినతిపత్రం అందించి కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు అధికారపార్టీ కక్షసాధింపు చేస్తు గతంలో కూడ 20పంచాయితీలకు గాను 19పంచాయితీలకు నిధులు కేటాయించి ఒక్క మద్దివంచ పంచాయితీకి నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యం వహించి పంచాయితీ అభివృద్ధికి విరోధ ం చూపారని ఆరోపించారు. అధికారపక్షం పార్టీలకు అతీతంగా వ్యవహరిస్తు పంచాయితీల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. మండలంలో ఎన్ఆర్ఈజీఎస్ నుండి మద్దివంచ పంచాయితీకి నిధులు రాకుండా చేస్తు అభివృద్దిని అడ్డుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా పంచాయితీ అభివృద్ధికి సానుకూలంగా వ్యవహరించి పంచాయితీకి అందాల్సిన ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ లావుడ్య భీముడు, నాయకులు జడ సత్యనారాయణ, గౌనిభద్రయ్య, చంద్రయ్య, రాంబాబు, నయీమ్, తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## మొద్దుల గూడెంలో ఘోర రోడ్డు ప్రమాదం

### ఇద్దరు మృతి, 15 మంది కూలీలకు గాయాలు

### బాధిత కూలీలను పరామర్శించిన ఎమ్మెల్యే సీతక్క

ములుగు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :





ములుగు జిల్లా తాడ్వాయి మండలం బయ్యక్కపేట క్రాస్ వద్ద శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో ఇద్దరు మృతి చెందగా, 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలలోకి వెళితే.., గోవిందరావుపేట మండలం మొద్దుల గూడెం కు చెందిన మహిళా కూలీలు, మిర్చి తోటలో ఏరివేత పనికోసం ఆటోలో వెళ్తుండగా అదుపుతప్పి రోడ్డు ప్రక్కనే ఉన్న కరంటు స్తంభానికి ఢీ కొని బోల్తా పడింది. ఈ సంఘటనలో బానోతు జ్యోతి (40), ఎల్లబోయిన సునీత (30) మృతి చెందారు. గాయపడిన కూలీలను చికిత్స నిమిత్తం ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన నలుగురు కూలీలో మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన కూలీలకు ఏరియా ఆసుపత్రి వైద్యులు చికిత్స జరుపుతున్నారు. కాగా విషయం తెలుసుకున్న ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆసుపత్రికి వెళ్లి గాయపడిన వారిని పరామర్శించి, మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## బీసీల హక్కుల కోసం ఢిల్లీలోని

### జంతర్ మంతర్ వద్ద 8,9 తేదీల్లో ధర్నా

ములుగు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :



జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీ ఆర్. క్రిష్ణయ్య ఆధ్వర్యంలో బీసీల హక్కుల కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఈ నెల 8, 9 వ తేదీల్లో ధర్నా నిర్వహిస్తున్నట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు అన్నారు. జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశ జనాభాలో 60 శాతం ఉన్న బీసీలు రాజకీయంగా వెనుకబడి ఉన్నారని, అందుకోసం పార్లమెంట్ బీసీ బిల్లు పెట్టి చట్ట సభల్లో 50 శాతం రాజకీయ రిజర్వేషన్లను కల్పించాలని కేంద్ర స్థాయి లో బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని తెలిపారు. బీసీ ఉద్యోగుల ప్రమోషన్‌లో రిజర్వేషన్‌లు కల్పించాలని, బీసీ క్రీమిలేయర్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. క్రిష్ణయ్య ఆధ్వర్యంలో చేపట్టే ధర్నాలు, కేంద్ర మంత్రుల ముట్టడి తదితర కార్యక్రమాలు ఉంటాయని రాజు పేర్కొన్నారు. ములుగు జిల్లా నుంచి వెళ్లామని బీసీ హక్కులు సాధించే వరకు పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టె వరకు ఈ పోరాటాలు ఆగవని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొనుపుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం నూతన గ్రామ కమిటీ ఎన్నిక

దుగ్గొండి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త
మున్నూరు కాపు సంఘం నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కూరతోట తానేష్‌ను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని గుడి మహేశ్వరం గ్రామంలో శనివారం మున్నూరుకాపు సంఘం సమావేశం జరిగింది. ఉపాధ్యక్షులుగా అడుప కొమురయ్య, కస్తూరా సమ్మయ్య, జనరల్ సెక్రటరి బట్టు విక్రమ్, జాయింట్ సెక్రటరిలు పోశాల లచ్చయ్య, మాడిశెట్టి నాగరాజు, సెక్రటీలు బట్టు బుచ్చయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరిలు అడుప బుచ్చయ్య, పోశాల సాంబయ్య, కోశాధికారి తోగరు రాజు, కార్యవర్గ సభ్యులు బట్టు రాజు, ప్రసాద్, బట్టు యాదగిరి, పుప్పాల సాంబయ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అడుప సుధాకర్, ఉపసర్పంచ్ పోశాల రాంబాబు, సొసైటి చైర్మన్ బట్టు పైడయ్య, శంకేషి రమేష్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.

# పరకాల వార్త

## గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :



నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రఘునాథపల్లి మండలం ఆంధ్రతండా గ్రామానికిచెందిన సర్పంచ్ అలాగే ఉపసర్పంచ్‌లు మండలపార్టీ అధ్యక్షుడు వారాల రమేష్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యను మర్యాదపూర్వకంగా కలిసి తమ గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బానోతు బన్‌సూర్య, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి తాటికొండ వెంకటేశ్‌యాదవ్, ఉపసర్పంచ్ నేతావత్ వీరన్న, మండల కోశాధికారి శివరాత్రి రాజు, మండల యూత్ నాయకులు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సీలింగ్ భూములను పరిశీలించిన ఆర్డీవో

రాయపర్తి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



రాయపర్తి మండలంలోని తిర్మలాయిపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 369, 370, 371, 373లో గల 43 ఎకరాల సీలింగ్ భూములను శనివారం ఆర్డీవో మహేందర్ జీ ఎంపిపి అనిమిరెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు తిర్మలాయపల్లి శివారులో గల సీలింగ్ భూములను కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఆయిల్ ఫామ్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణం కోసం సోమవారం ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ వస్తున్నందున రికార్డులను పరిశీలించిన సర్వే రిపోర్ట్ తయారు చేయడం జరిగిందని అన్నారు. తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, సర్పంచ్‌లు కుక్కల భాస్కర్, గజవెల్లి అనంతప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వాడకంపై అవగాహన

పరకాల, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



పరకాల పట్టణంలోని మాదారం కాలనీలో విద్యుత్ శాఖ అధికారులు, కాలనీవాసులకు విద్యుత్ వాడకంపై శనివారం అవగాహన కల్పించారు. కాలనీవాసులు ఎస్సీ సర్టిఫికెట్‌ను వివిధ కార్యాలు అందజేస్తే విద్యుత్ శాఖ కార్యాలయంలో అందజేస్తే 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వాడుకోవచ్చని విద్యుత్ శాఖ అధికారులు పేర్కొన్నారు. విద్యుత్ సౌకర్యం వల్ల ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతోందని దీని వల్ల నాణ్యమైన విద్యుత్ అందించలేకపోతున్నాయని విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు అన్నారు. గ్రామ ప్రజలు అందరు ప్రతి ఒక్కరు మీటర్ కలిగి ఉండాలని దీని ద్వారా ఉచిత కరెంటు వాడుకోవచ్చని తెలిపారు. 101 యూనిట్ల వరకు విద్యుత్‌ను వాడుకోవచ్చని తెలిపారు. 101 యూనిట్ల వరకు విద్యుత్తును వాడుకునేం దుకు అవకాశం ఉందని ఎస్సీ, ఎస్టీ కాలనీకి చెందిన వారు ఉపయోగించుకోవాలని తెలిపారు. లైన్మెన్ శ్రీనివాస్, వెంకటరమణ కాలనీ వాసులు పేర్కొన్నారు.

# ఆటోవాలా ఆగడాలు ఆపేదెవరు?

పరకాల- ప్రభాతవార్త

పరకాల పట్టణంలో ఆటో నిర్వాహకులు ఇష్టా రాజ్యంగా ఆటోలు పార్కింగ్ చేస్తున్నారు. ప్రధానంగా మూల మలుపులు ఉన్న





ప్రాంతాలలోనూ, షాపుల ముందు పార్కింగ్ చేస్తూ ఆటంకాలుగా మారుతున్నారు. టర్నింగ్ పాయింట్ల మూల తిరిగే వాహనదారులకు ఆ వైపు నుంచి వచ్చే వాహనాలు కనిపించకుండా ప్రమాధాలకు కారకులు అవుతున్నారు. బస్ స్టేషన్ ప్రాంతంలోని హుజురాబాద్, వెల్లంపల్లి, హన్మకొండ, జయడిలాక్స్ రోడ్డులలో ప్రధానంగా టర్నింగ్ పాయింట్ల వద్దే అడ్డాలుగా ఏర్పాటు చేసుకొని దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల ఒక వైపు ముందు ఆటో నిలిపి అర్ధగంట దాటిన తీయకుండా ఉండడంతో తన కస్టమర్లకు ఇబ్బందిగా ఉంది. ఆటో తీయమని చెప్పగా కొంత సేపు అనంతరం తీస్తానని దబాయించడం కనిపించింది. ఓపిక నశించిన షాపు యజమాని ఇక్కడి నుండి ఆటో తీయాలని పట్టుబడడంతో ఎవరిని తీసుకు వస్తావు. తీసుకురావో అంటూ ఎస్ఐని పిలుస్తావా, సీఐని పిలుస్తావా అంటూ బెదిరించడం గమనార్హం. ఇదిలా ఉండగా ఏకంగా సైడు కాలవలనే మూసివేసి ఆటో అడ్డాలుగా మార్చుకోవడం ఇక్కడ ప్రస్థావనార్హం. స్టేషన్ చౌరస్తాలోని ప్రధాన రహదారులలోని అన్ని షాపుల ముందు ఆటోలు నిలపడం వారికి రిజావుగా మారింది. షాపుల యజమానులు ఆటోలు తొలగించాలని అనడం మామూలైపోయింది. టర్నింగ్ పాయింట్ల వద్ద వాహనాలు నిలుపకడూదనే నిబంధన ఉన్నప్పటికీ ఆటోలు, వాహనదారులు ఆ నిబంధనలను పాడించకపోవడం విడ్డూరం కాగా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులు సైతం పట్టిపట్టనట్లుగా వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది.

## ఆత్మకూరు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

**- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

పరకాల, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



ఆత్మకూరు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శనివారం గ్రామంలో రూ.3 కోట్ల 60 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు మరియు సైడు కాల్వల నిర్మాణ పనులను సంబంధిత అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు కాలనీలలో కలినడకన తిరుగుతూ ప్రజలతో మాట్లాడుతూ సమస్యలను అడిగి తెలుసుకుంటు అభివృద్ధి పనులను పరిశీలించారు. సీసీ రోడ్లు, సైడ్రైన్ల నిర్మాణ పనులపై అధికారులకు పలు సూచనలు చేశారు. నాణ్యమైన పనులు చేపట్టి, పనులు వేగవంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కడియం యువసేన క్యాలెండర్ ఆవిష్కరణ

జఫర్‌గడ్, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :



కడియం యువసేన ఆధ్వర్యంలో కడియం ఫౌండేషన్ సహకారంతో రూపొందించిన కడియం యువసేన 2023నూతన సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్ కడియం శ్రీహరి అభిమానులు, పార్టీ జిల్లానాయకులు, కడియం యువసేన నాయకుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాక్‌రావు, పార్టీ జిల్లా నాయకులు బానోతురాజేష్‌నాయక్, అన్నెపు అశోక్, ఎడ్ల వెంకటస్వామి, సొంటిరెడ్డి సంపత్‌రెడ్డి, సర్పంచ్‌లు గోనెజయపాల్‌రెడ్డి, మందమల్లేశం, అనితసుధాకర్‌బాబు, రాజేశ్వరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాలవెలుగుకు వితరణ

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 4:

మణుగూరు మండల కేంద్రం సంతోష్‌నగర్‌లోని బాలవెలుగు పాఠశాలకు మణుగూరు ఏరియా పీకే ఓసీ-2 రక్షణ విభాగం ఉద్యోగుల ఆధ్వర్యంలో శనివారం 125 కేజీ బియ్యం వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పీకే ఓసీ సేఫ్టీ ఆఫీసర్ ఎం.లింగబాబు, జి.వరుణ్, ఎండీ పర్వేజ్, కార్తిక్, ఉపేందర్, బిక్షపతి, శేషగిరి, నర్సయ్య, కృష్ణ, అరుణాచారి, లింగమూర్తి, శ్రావణ్‌కుమార్, విమల్ కుమార్, రాంబాబు, శివకుమార్, సతీష్‌కుమార్, పాల్గొన్నారు.

## పది పరీక్షా విధానంపై అవగాహన

రాయపర్తి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



పదవ తరగతిలో మారిన పరీక్షా విధానంపై ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి ఆదేశానుసారం మండల కేంద్రంలో ఓరియంటేషన్ ప్రోగ్రాం డీసీఈబీ సెక్రటరీ గారే కృష్ణమూర్తి నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్షా పేపర్ అవగాహన కల్పించారు. 100 శాతం సిలబస్‌పై అవగాహన కల్పించారు. వంద శాతం రిజల్ట్ పొందుట కొరకు, 10/10 జీపీఏ ఎక్కువ విద్యార్థులు సాధించుటకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. స్థానిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఏ.ఉమాదేవి, ఈసీఇబీ అసిస్టెంట్ సెక్రటరీ సిమెచ్ శ్రీధర్, జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్ అనురాధ, మహేశ్వర్, కుమారస్వామి, ఉపాధ్యాయిని ఉపాధ్యా యులు ఎంఆర్సీ సిబ్బంది, యాకయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

జఫర్‌గడ్, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :



మండలంలోని షాపెల్లి గ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు ఎనగందుల గిరిధర్‌రెడ్డి అనారోగ్యంతో మరణించడంతో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య గిరిధర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ బేబి శ్రీనివాస్, మార్కెట్‌చైర్మన్ గుజ్జరి రాజు, మహేందర్‌రెడ్డి, పెండ్లి స్వామి, గ్రామసర్పంచ్ మండల అండాలు యాదగిరి, మార్కెట్ డైరెక్టర్ రాజ్‌కుమార్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మల్కాపూర్‌లో తాగునీటికి రెండులక్షల జడ్పీనిధులు అందచేత

చిల్పూర్, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :

మండలంలోని మల్కాపూర్ గ్రామాభివృద్ధిలో భాగంగా తాగునీటి సమస్య పరిష్కారం తీర్చేందుకు జడ్పీనిధుల ద్వారా మంజూరైన రెండులక్షల నిధుల ప్రొసిడింగ్ పత్రాన్ని గ్రామశాఖ అధ్యక్షులు మాధవరెడ్డికి జనగామ జడ్పీచైర్మన్, పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్‌రెడ్డి అందచేశారు. ఈ కార్యక్రమంలో మంతెన రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడి పాలనకు మద్దతు పలుకుతున్న యువత

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ప్రధాన మంత్రి నరేంద్రమోడి పాలనకు యువత జై కొడుతుంది అని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా ఆరవ డివిజన్ పరిధిలోని లష్కర్‌బజార్ వద్ద డివిజన్ అధ్యక్షులు చింతల రఘుపతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు తౌటం సంతోష్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని ఆరవ డివిజన్ నుండి దాదాపు 100 మంది యువకులు భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, మరియు మాజీ ఎమ్మెల్యే మర్తినేని ధర్మారావు నూతనంగా పార్టీలో చేరిన యువతకు బిజెపి కండువా కప్పి సాదరంగా భారతీయ జనతా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రావు పద్మ మాట్లాడుతూ నరేంద్ర మోడి పరిపాలన తీరు భారతీయ జనతా పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై పార్టీలో యువత చేరుతున్నారని అని, తెలంగాణలో రోజు రోజుకు బిజెపి పార్టీకి ఆదరణ పెరుగుతుందని ముఖ్యంగా నియోజకవర్గంలో పార్టీలో చేరుతూ బిజెపికి మద్దతు తెలియజేస్తున్నారని అన్నారు. అధికారంలోకి వస్తే నిరుద్యోగ భృతి ఇస్తామని మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కేసిఆర్ ప్రభుత్వం ఏండ్లు గడుస్తున్నా యువతను పట్టించుకోవడం దారుణమని, రేపు కేసిఆర్ ప్రభుత్వం గద్దె దిగడానికి యువత పెద్ద ఎత్తున నడూం భించాలని యువతకు



పిలుపునిచ్చారు. నేడు వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజల అవసరాలను పక్కనపెట్టి తమ ఎదుగుదలనే ఎజెండాగా పెట్టుకొని చెరువులను పార్కులను, ప్రభుత్వ స్థలాలను కబ్జాలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని.. రానున్న రోజుల్లో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమించి కబ్జాకు గురైన ప్రభుత్వం ఆస్తులను, తిరిగి స్వాదీనం చేసుకుంటానమి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పాశికంటి రాజేంద్రప్రసాద్, జిల్లా కార్యదర్శి తోపుచర్ల అర్చన మధు, సుదన్, నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారాయణ, జిల్లా ఓబీసీ నాయకులు సంతోష్‌యాదవ్, శనిగరం విజయ్, రాజమౌళి, సది, హరిబాబు, ర్మెట్ట శ్రీనివాస్, రావుల సుదర్శన్, శ్రీనివాస్, నవజ్యోత్‌బేడీ, అరణ్యారెడ్డి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా బైరి రామకృష్ణ

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా హన్మకొండ వడ్డెపెల్లికి చెందిన బైరి రవికృష్ణను శనివారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులుగా జుజుల శ్రీనివాస్ నియమించారు. హైదరాబాద్ బీసీ భవన్‌లో జరిగిన విలేకరు సమావేశంలో నియమాక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బైరి రవికృష్ణ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వివిధ పదవిలో పనిచేస్తూ, బీసీ వర్గాలను చైతన్యం చేస్తూ, బీసీల శ్రేయస్సు కొరకు నేను చేస్తున్న కృషిని గుర్తించి నన్ను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యఓఉలుగా నియమించినందుకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీజాజుల శ్రీనివాస్‌కి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులకు, వివిధ పదవిలో పనిచేస్తూ, బీసీ వర్గాలను చైతన్యం చేస్తూ బీసీల శ్రేయస్సు కొరకు నేను చేస్తున్న కృషిని గుర్తించి నన్ను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా నియమించినందుకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీజాజుల శ్రీనివాస్‌కి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులకు, వివిధ జిల్లాల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాభోయే రోజుల్లో బీసీ సంక్షేమ సంఘాన్ని గ్రామస్థాయికి తీసుకెళ్లి బీసీ కులాల్లో చైతన్యం తీసుకొచ్చి వారిలో ఐక్యత తీసుకురావాలని కృషి చేస్తానని అన్నారు.

# తెలంగాణ ఉద్యమ విద్యార్థుల సంఘర్షణ సభ

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :

కేయూ గెస్ట్‌హౌస్ కేయూ విద్యార్థిసంఘాల జాక్ ఆధ్వర్యంలో తెలంగాణలో 11యూనివర్శిటీల విద్యార్థులను ఉద్యమకారులను మేధావులను మమేకం చేసి తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల సంఘర్షణ సభ నిర్వహించడం సన్నాహక సమావేశం ఏర్పాటుచేశారు. రాజకీయపార్టీలు ఉద్యమకారులను తమ అవసరాలకోసం వాడుకుంటున్నారని, యూనివర్శిటీలకు నిధులు కేటాయించకుండా నిర్వీర్యం



చేస్తున్నారని, ఉద్యమకారులకు మంచిరోజులు రావాలనే ఉద్దేశంతో ఈసభ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో నిరుద్యోగుల కోసం ప్రత్యేక ఎజెండా ఏర్పాటు చేయాలని, ఈసభ ద్వారా విద్యార్థి డిక్లరేషన్ విడుదల చేస్తామని, అన్ని రాజకీయ పార్టీలను మేధావులను విద్యార్థి నిరుద్యోగులను ఉద్యమకారులను ఈ సభకు ఆహ్వానిస్తున్నామని, త్వరలో కరపత్రం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పూర్తి ఎజెండాని ప్రకటిస్తామని తెలియచేశారు. కార్యక్రమంలో కేయూజాక్ చైర్మన్ తిరుప్ తియాదవ్, విజయ్‌కన్నా, రాజు నాయక్, మేడరంజిత్‌కుమార్, మంద నరేష్, సతీష్, మధు, ఎండి.పాషా, రాజేందర్,మనోహర్, ప్రశాంత్, శ్రీకాంత్, సురేష్ నాయక్ పాల్గొన్నారు.

## ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరము



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ఇంటర్నేషనల్ క్యా న్సర్ డే సంద`ర్భంగా వరంగల్, హన్మ కొండ జిల్లా ప్రధాన న్యాయ మూర్తులు కే.రాధా దేవి, యం.కృష్ణమూర్తి, జిల్లా కోర్టు న్యాయ సేవా సదనం బిల్డింగ్లో ఒమెగా బన్ను హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే.రాధాదేవి మాట్లాడుతూ క్యాన్సర్ పట్ల ప్రజలకు అవగాహన పెంచడానికి దాని నివారణ, గుర్తింపును చికిత్సను ప్రోత్సహించేందుకు ఫిబ్రవరి 4న అంతర్జాతీయ క్యాన్ రోజుగా జరుపుకోవడం జరుగుతుందని ప్రజలలో క్యాన్సరల్ పట్ల అవగాహన ఉంటేనే, దాని భారిన పడకుండా జాగ్రత్త పడగలం మనం చేసే చిన్న చిన్న తప్పుల వల్ల మనకు తెలియకుండానే క్యాన్సర్ వ్యాధికి దగ్గరవుతున్నాము. వ్యాధికి గల కారణాలు, వ్యాధి లక్షణాలు, నివారణ ఉపాయాల పట్ల అవగాహన కలిగి ఉంటే క్యాన్సర్ రాకుండా చేసుకోవచ్చునని, క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండి. సరైన నియమ నిబంధనలు పాటిస్తే క్యాన్సర్‌నదు ఎదుర్కొనవచ్చునన్నారు. చాలా క్యాన్సర్లను ముందుగానే గుర్తించి తగిన చికిత్స చేస్తే నయం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.కృష్ణమూర్తి, పద్మజ, యం వెంకటేశ్వరరావు, జె.ఉపేందర్‌రావు, బి.శ్రీనివాసులు, ఒమెగా బన్ను హాస్పిటల్ క్యాన్సర్ వైద్య నిపుణులు డా.శ్రీవల్లి, డా.భగీరథ్, యం. ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్జంక్ట్ ప్రొఫెసర్‌గా అచ్చయ్య నియామకం

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :

ఫార్మసీ విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య గార్లపాటి అచ్చయ్యకు అడ్జంక్ట్ ప్రొఫెసర్‌గా నియమిస్తూ కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ శనివారం ఉత్తర్వులు అందచేశారు.



## ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు సర్టిఫికెట్ల బహుకరణ

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :



కేయూ జాతీయ సేవాపథక విభాగం ఆధ్వర్యంలో పారిశుధ్య నిర్వహణ అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య శనివారం తన కార్యాలయంలో సర్టిఫికెట్లు బహుకరించారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు విద్యతోపాటు సామాజిక కార్యక్రమాలపై అవగాహన పెంపొందించడానికి శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, ఎన్ఎస్ఎస్ విభాగం అధ్యాపకులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ చందులాల్, డాక్టర్ శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## గాయని వాణి జయరాం మృతిపట్ల మంత్రి ఎర్రబెల్లి సంతాపం

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



ప్రముఖ సినీ నేపథ్య గాయని, పద్మభూషన్ పరిస్కార గ్రహీత వాణి జయరామ్ మృతిపట్ల రాష్ట్ర ప ం చా య ం తీ రా జ్ గ్రామీణాభిశృద్ధి, గ్రామీణ నీటిసరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సంతాపం తెలిపారు. మాసైనా, క్లాస్ అయినా, క్లాసికల్ అయినా, జాజ్ అయినా ఆమె తన గొంతుతో పాటలకు ప్రాణం పోసి శ్రోతలను అలరించిన గొప్ప గాయని అన్నారు. 14 బాషల్లో 20వేలకు పైగా పాటలు పాడిన వాణీజయరాం సినీ రంగానికి అందించిన సేవలు విశేషమైనవి అన్నారు. ఆమె మృతి చిత్ర పరిశ్రమకు, సంగీత ప్రపంచానికి తీరని లోటని అభివర్ణించారు. వాణీ జయరాం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతున్ని ప్రార్ధించారు.

## కేయూ ఎన్‌సీసీ విద్యార్థికి అభినందనలు

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :



కేయూ ఇంజనీరింగ్ కళ్ళాశాల ఎన్‌సీసీ కెడెట్ ఇస్లావత్ నవీన్‌ను వీసీ ఆచార్య టి.రమేష్ అభినందించారు. 2023, జనవరి 26వ తేదీన కొత్తఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే పెరేడ్ కాడేట్ ఇస్లావత్ నవీన్ పాల్గొన్నారు. తరువాత రోజు జరిగిన ప్రైమ్ మినిస్టర్ ర్యాలీలో పాల్గొని మెడల్ సాధించిన కాడేట్ నవీన్‌ను ఆచార్య రమేష్ అభినందించారు. నవీన్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మూడవ సంవత్సరం ఈసీఈ విభాగంలో చదువుతున్నాడు. గతంలో 2018లో కూడా ఈ కళాశాల నుంచి ఒక కాడేట్ రిపబ్లిక్‌డే పెరేడ్‌కు హాజరైనట్లు ప్రిన్సిపాల్ ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. కాడేట్ ఇస్లావత్ నవీన్‌ను రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ ఆచార్య పి.మల్లారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.మహేందర్, కళాశాల ఎన్‌సీసీ ఆఫీసర్ డాక్టర్ విజయ్, బోధనా బోధనేతర సిబ్బంది అభినందించారు.




# కుల సంఘాల భవనాలు నిర్మించాకే ఓట్లు అడుగుతాం

**- కాంగ్రెస్ నాయకుల ఆరోపణలు అర్థరహితం - టిఆర్ఎస్ నాయకులు**

**నర్సంపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**
పట్టణంలో 41 కుల సంఘాల ఆత్మగౌరవ భవనాలు నిర్మించిన తర్వాతనే రాబోయే ఎన్నికల్లో ఓట్లు అడుగుతామని భవనాల నిర్మాణంపై కాంగ్రెస్ నాయకుల ఆరోపణలు అర్థరహితమని టిఆర్ఎస్ పార్టీ నాయకులు విమర్శించారు. శనివారం పట్టణంలోని అతిథి గృహంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మాజీ ఎంపిపి నల్లా మనోహర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ, మున్సిపల్ వైస్‌చైర్మన్ మునిగాల వెంకటరెడ్డిలు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పట్టణంలోని అన్ని కుల సంఘాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించి ఇస్తానని హామి ఇచ్చారని ఈ హామి మేరకు టఫ్‌కో నుంచి రూపాయలు 7.5 కోట్లు మంజూరి చేసి భవన నిర్మాణాలకు శంకుస్థాపనలు చేయగా ఇక్కడున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కోర్టుకు వెళ్లి భవన నిర్మాణాలను ఆపారని ఆరోపించారు. కాగా ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చేందుకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి కేసిఆర్ మంత్రి కెటిఆర్‌ల సహకారంతో రాష్ట్ర అభివృద్ధి నిధుల నుంచి జీవో నెంబర్ 44 ప్రకారం రూపాయలు 15 కోట్లు మంజూరి చేయించారన్నారు. ఇది గిట్టని కాంగ్రెస్ నాయకులు ఓట్ల కోసమే పెద్ది కుల భవనాలు నిర్మిస్తానని అబద్దాలు చెబుతున్నారని ఇది వారి రాజకీయ దురుద్దేశానికి నిదర్శనమన్నారు. ఆరు నెలల్లో అన్ని కుల సంఘాలకు భవనాలు నిర్మించిన తర్వాతే ఓట్లు అడుగుతామన్నారు. అదేవిధంగా డివిజన్‌తో పాటు పట్టణంలో నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించాలనే లక్ష్యం ఉన్నప్పటికి 2014లో ఎమ్మెల్యేగా గెలుపొందిన దొంతి మాధవరెడ్డి, అసైండ్‌మెంట్ కమిటీ చైర్మన్‌గా ఉండి లబ్ధిదారులను ఎంపిక చేయకపోవడం ఇండ్ల నిర్మాణానికి భూమి ఎంపిక చేయకపోవడమే కారణమని అన్నారు. 2018 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందిన పెద్ది సుదర్శన్‌రెడ్డి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం కృషి చేయగా ఆర్థిక ఇబ్బందులతో పాటు రెండు సంవత్సరాలు కోవిడ్ రావడం వలన జాప్యం జరిగిందని ప్రస్తుతం అసెంబ్లీ బడ్జెట్



సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణంపై ప్రభుత్వం క్లారిటీ ఇస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పటికైనా కోర్టులో వేసిన కేసును వాపసు తీసుకుంటే అప్పుడు కుల సంఘాల కోసం కేటాయించిన 7.5 కోట్ల నిధులను సైతం భవన నిర్మాణానికి కేటాయించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు డా.లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, కౌన్సిలర్ దార్ల రమాదేవి, ఎంపిపి మోతె కళావతి, గోనె యువరాజు, గుంటి కిషన్, రావుల సతీష్, కొంకీస జ్ఞాన సాగర్, కుల సంఘాల ప్రతినిధులు బాల్నె సర్వేషం, రుద్ర ఓంప్రకాష్, డాక్టర్ ఉదయ్‌సింగ్‌లతో పాటు కౌన్సిలర్ పాషా, నాయకులు, నాగిశెట్టి ప్రసాద్, చంద్రమౌళి, ఆబోతు రాజు, పుల్లూరి స్వామి, అప్పాల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు కోతలను నివారించాలి


**-రైతంగానికి 24గంటల ఉచిత విద్యుత్‌ను అందించాలి**



**నర్సంపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**
కరెంటు కోతలను నివారించి రైతాంగానికి 24గంటల విద్యుత్‌ను అందించాలని సిపిఐఎంఎల్ న్యూడెమాక్రసీ డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ నిరంతర కరెంటు కోతలను నివారించి ఏజన్సీ గ్రామాలలో మారుమూల గ్రామాలలో నిరంతర కరెంటు కోతల వలన పైర్లు ఎండిపోతున్నాయని కనీసం 5, 6 గంటలు కూడా కోతలు లేకుండా కరెంటు సరఫరా కావటం లేదని స్థానిక నర్సంపేటలోని అంబేద్కర్ సెంటర్‌లో కేసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. కరెంటు కోతలకు నిరసనగా రైతుల ఆధ్వర్యంలో ధర్నాను ఉద్దేశించి 24 గంటలు నిరంతరం కరెంటు సరఫరా చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న కేసిఆర్ పాలనలో పైర్లు ఎండిపోతున్నాయని, కరెంటు కోతలు, లో ఓల్టేజీతో నల్లబెల్లి మండలంలోని ఏజన్సీ లో వ్యవసాయ మోటర్లు కాలిపోతున్నాయని అన్నారు. అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా స్పందించటం లేదని విమర్శించారు. కరెంటు కోతలను నివారించి పగటి పూట 12 గంటలైనా నిరంతరంగా కరెంటు సరఫరా చేయాలని కోరారు. ఏజెన్సీ రైతులపై విద్యుత్ అధికారులు నిర్లక్ష్య వైఖరిని వీడనాడాలని తక్షణమే కరెంటు కోతలను నివారించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. కరెంటు కోతలను లో ఓల్టేజీని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమాక్రసీ డివిజన్ నాయకులు గుర్రం అజయ్, ఆకుల వెంకటస్వామి, దనసరి సురేష్, సుమన్, భోగి సారంగపాణి, కుమార్, సాంబన్న, రవి, రాజేష్, మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ వర్కర్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అశోక్

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**
తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన అబ్బుదాసి అశోక్ ఎన్నికయ్యారు. ఈ మేరకు వరంగల్‌లోని పబ్లిక్ గార్డెన్‌లో జరిగిన వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా సమావేశంలో అశోక్‌ను ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. అలాగే ఖాదర్‌పేట గ్రామానికి చెందిన తుమ్మలపల్లి ఎల్లమ్మ, జిల్లా కమిటీ సభ్యురాలుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. కాగా అశోక్ గ్రామ పంచాయతీలో పంప్ ఆపరేటర్‌గా పనిచేస్తూ గత 8 సంవత్సరాలుగా యూనియన్‌లో ఎంతో చురుకుగా పని చేస్తున్నాడు.



గ్రామ స్థాయి నుండి మొదలుకొని జిల్లా రాష్ట్ర స్థాయిలో యూనియన్ కార్యక్రమాలను విజయవంతం చేస్తూ యూనియన్ అభివృద్ధికి పాటుపడుతున్నారు. ఈయన యొక్క పనితీరును గుర్తించిన రాష్ట్ర కమిటి జిల్లా కమిటి అశోక్‌కు తగిన ప్రధాన్యత కల్పించారు. కాగా తనకు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక చేయడం పట్ల అశోక్ సంతోషం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో కార్మికుల సంక్షేమానికి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. కాగా తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య జిల్లా బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పది ప్రశ్నపత్రాలపై ఉపాధ్యాయులకు అవగాహన

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**
పదో తరగతి వార్షిక పరీక్షల ప్రశ్నాపత్రాలపై పాఠశాలల హెచ్ఎంలకు శనివారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. జిల్లా విద్యాశాఖాధికారి డీసిఇబి ఆదేశాల మేరకు జిల్లా రిసోర్స్ పర్సన్‌లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. రెండు రోజుల సదస్సులో భాగంగా తొలిరోజు హెచ్ఎంలకు తెలుగు, ఇంగ్లీష్, హిందీ సబ్జెక్టుల ప్రశ్నపత్రాలపై వారికి వివరించారు. వార్షికల్లో



లఘు ప్రశ్నలు, వ్యాసరూప లఘుప్రశ్నలు, పదజాలం, వ్యాకరణం వంటి పలు అంశాలపైన వారితో చర్చించి ప్రశ్నపత్రం రూపొందించడంపై పలు అశాలపై వివరించారు. దీనిపై పలువురు ఉపాధ్యాయులు తమ అభిప్రాయాలను భిన్న రీతిలో తెలిపారు. ప్రశ్నపత్రాలు గతంలో మాదిరిగానే ఉండటం ఎంతో మంచిదని వారు సూచించారు. అంతే తప్పా విద్యార్థులకు ఇబ్బంది కరంగా ప్రశ్నపత్రాలు ఉండకూడదన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎంలు రజిని, జిల్లా రిజర్స్ పర్సన్‌లు రవి, అనువమ, కిషోర్, ఉపాధ్యాయులు సిఆర్‌పి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు పండితులకు పదోన్నతులు కల్పించాలి



**దుగ్గొండి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**
తెలుగు పండితులకు పదోన్నతులు కల్పించాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షుడు క్కొర్ల రమేష్ అన్నారు. మండల కేంద్రం ఉన్నత పాఠశాలలో తెలుగు ప్రశ్నాపత్రంపై ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొని బాషాపండితులు హింది, వ్యాయామ ఉపాధ్యాయులు శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు, హింది, వ్యాయామ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి ఆదుకోవాలన్నారు. ఈ నెలలో జరుగుతున్న పదోన్నతుల్లో అందరికి అవకాశం కల్పించాలన్నారు. జీవో నెంబర్ 110 ప్రకారం పదోన్నతులు ఇవ్వాలన్నారు. లేని సమక్షంలో ఉద్యతం చేస్తామన్నారు. 9, 10వ తరగతులకు భోదన చేయకుండా సహాయ నిరాకరణ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంజు సుప్రియ, వేణుగోపాల్, దేవేందర్, రామకృష్ణ, శ్రీలత, రమ, ఇంద్రసేనారెడ్డి, సంధ్యారాణిలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ



**దుగ్గొండి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**
పోలింగ్ కేంద్రాలలో మౌళిక వసతులు కల్పించాలని తహసీల్దార్ సంపత్‌కుమార్ అన్నారు. మండలంలోని గోపాలపురం మల్లంపల్లి మర్రిపల్లి, మహ్మదాపురం, తిమ్మంపేట, నారాయణతండా, గ్రామాల్లో శనివారం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో ల్యాంపులు, ఫర్నిచర్, త్రాగునీరు, భవనం, ఫ్యాన్లు కల్పించే విధంగా చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఎంత మంది ఓటర్లు ఉన్నారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. వికలాంగులకు వృద్దులకు వసతులు కల్పించే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఆనందకుమార్, వీఆర్ఏ రవీందర్‌లు ఉన్నారు.

## గడ్డిమందు కొట్టినవారిపై కేసు నమోదు

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**
పంట చేనుపై గడ్డిమందు పిచికారి చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు. మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన నానబోయిన కైలాసం రెండు ఎకరాల మొక్కజొన్న పంటను సాగు చేశాడన్నారు. ఇదే క్రమంలో గీసుగొండ మండలం శాయంపేట గ్రామానికి చెందిన గాదె శ్రీకాంత్, గాదరుల దూదయ్యలు మొక్కజొన్న పంటపై గడ్డిమందు పిచికారి చేశారన్నారు. దీంతో పంట పాడైపోయిందన్నారు. బాదితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శ్రీకాంత్ దూదయ్యలపై కేసు నమోదు చేసి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

# ప్రజా సమస్యలపై రేవంత్‌రెడ్డి పాదయాత్ర

**మేడారం నుండి అసలు కథ మొదలు**
**హామీలు నెరవేర్చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం**
**గ్రామాలల్లో సమస్యలు తెలుసుకునేందుకే పాదయాత్ర**
**ధరణితో తలలు పట్టుకుంటున్న రైతులు**
**రైతులకు విధ్యుత్ ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం**

మంగపేట ఫిబ్రవరి4, ప్రభాతవార్త

తెలంగాణాలో కాంగ్రేస్ పార్టీకి పూర్వ వైభవం తేవడమే లక్ష్యంగా, తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణా ఇచ్చిన పార్టీ కాంగ్రేస్ పార్టీ అని, తెలంగాణాలో కాంగ్రేస్ పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా టీపిసీసీ అధ్యక్షులు, తెలంగాణా టైగర్ రేవంత్‌రెడ్డి తాడ్వాయి మండలం సమ్మక్క-సారలమ్మ గద్ద నుండి పాదయాత్ర ప్రారంభమవుతుందని గతంలో ఏరాజకీయ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మారుమూల ప్రాంతం నుండి పాదయాత్ర చేసిన సందర్భం లేదని ఎస్టీసెల్ ములుగు జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు గుమ్మడి సోమయ్య అన్నారు.

తెలంగాణా సెంటిమెంట్‌ను అడ్డుపెట్టుకుని అనేక హామీలు ఇచ్చి గద్దెను ఎక్కిన టిఆర్ఎస్ పార్టీ హామీలను నెరవేర్చకుండా తెలంగాణా ప్రజలను మోసం చేస్తుందని, నేడు బిఆర్ఎస్ పార్టీ పేరుతో కొత్తనాటకానికి కేంద్రం లో అధికారంలోకి వస్తామని పేరు మార్చుకుని బీఆర్ఎస్ పేరుతో అన్ని రాష్ట్రాల్లో తిరుగుతూ తెలంగాణా ప్రజలను మోసం చేస్తున్నారని సోమయ్య విమర్శించారు. రేవంత్‌రెడ్డి పాదయాత్ర మొదలు అవుతుండటంతో తెలంగాణాలోని అన్ని పార్టీల్లో కలవరం మొదలైందని ఈనెల 6న పస్రాలో జరిగే బహిరంగ సభలో రేవంత్‌రెడ్డి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు కాంగ్రేస్ పార్టీ నుండి బలమైన హెచ్చరిక చేయనున్నారు. తెలంగాణాలో పరిపాలన చేతకాకా దేశాన్ని పాలిస్తామనడం హాస్యాస్పదమన్నారు. ఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ముఖ్యంగా ప్రజా సమస్యలపైనే పాదయాత్ర ఉంటుందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఏకకాలంలో ఋణమాఫీ చేస్తామని చెప్పి నేటి వరకు ఆహామీని నెరవేర్చలేదని రైతులు ఇంకా వడ్డీలు చెల్లిస్తున్నారని విమర్శించారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వడం లేదని, డబుల్ బెడ్‌రూం ఇళ్ళు తెలంగాణాలో ఎంత మందికి ఇచ్చారన్నది ప్రశ్నార్థకమే అన్నారు. వ్యవసాయానికి 24గంటల నిరంత విద్యుత్ ఇస్తామనితెలిపి నేడు పగలు 6గంటలు కూడా ఇవ్వక పోవడంతో పంటలు ఎండుతున్నాయని విమర్శించారు. కేంద్రంలో బిజేపి పార్టీ కార్పోరేట్ సంస్థలకు కొమ్ము కాస్తుందని, దేశ సంపను కొంత మంది మిత్రులకు అప్ప జెపా ్తరని ఇజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు బ్యాంకుల్లో ఋణాలు తీసుకుని ఎగొట్టి ఇతర దేశాలకు పారిపో యారని వారిని రప్పించకుండా ఛోధ్యం చూస్తున్నారని విమర్శించారు. బిజేపి అధికారంలోకి వస్తే స్విస్ బ్యాంకులో డబ్బును తెప్పిస్తాం, పెద్ద నోట్లను రద్దు చేసి నల్లధనాన్ని అరికడతామని చెప్పిన మోథీ స్విస్ బ్యాంకులో నిల్వలను ఎక్కువ చేశారని, పెద్ద నోట్లను రద్దు చేసి సామాన్యులను ఇబ్బందుకు గురి చేసి ఉన్న కార్పోరేట్ సంస్థలకు, బడా బాబులకు వారికే నేరుగా పెద్ద నోట్లను ఇంటికి పంపారని ఇక అవినీతిని ఏవిదంగా బిజేపీ అరికడుతుందని విమర్శించారు. రేవంత్‌రెడ్డి పాదయాత్రతో తెలంగాణాలో కాంగ్రేస్‌కు పూర్వవైభవం వస్తుందని తెలిపారు. రాహుల్‌గాంధీ పాదయాత్ర విజయవంతం అయ్యిందని అదే ఊపుతో తెలంగాణాలో పాదయాత్ర మొదలవుతుందని ఆయన తెలిపారు. రేవంత్‌రెడ్డి పాదయాత్ర ప్రారంభం రోజు మంగపేట మండలం నుండి సుమారు 5వేల మందికిపైగా కార్యకర్తలు, నాయకులు వస్తున్నారని పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు.



# భాషాపండితులకు పదోన్నతులివ్వాలి




**భాషోపాధ్యాయుల ఐక్య వేదిక డిమాండ్**

ములుగు టౌన్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

భాషా పండితులను అప్‌గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పిస్తామని స్వయంగా ముఖ్యమంత్రి హామి ఇచ్చి 5 సంవత్సరాలు గడిచిన హామి నేరవేరలేదని నిరసన వ్యక్తం చేస్తూ, అంబేద్కర్, గాంధీజీ విగ్రహాలకు భాషోపాధ్యాయులు, పీఈటీల ఐక్యవేదిక ములుగు జిల్లా నాయకులు కొండ్లె కృష్ణమూర్తి, జెట్టి సుభాష్‌ల ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాషోపాధ్యాయులది ఆత్మగౌరవ పోరాటమని, ఈ షెడ్యూల్‌లోనే పదోన్నతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. భాషోపాధ్యాయులను, పీఈటీలను విస్మరించి మిగతా క్యాడర్‌కు పదోన్నతులు కల్పించటం పట్ల జీర్ణించుకోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చొరవతీసుకుని భాషోపాధ్యాయులకు, పీఈటీలకు పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమీద్, పబ్బు వెంకటేశ్వర్లు, జన్ను శ్యాంసన్, మంగ రాజు, బానోత్ విజయ్, శేషు, రాణి, చారీ, సుబ్బారెడ్డి, శ్రీధర్, మంద రవీంధ్ర, రాజు, బాలాజీ, రాంచందర్,ఏడుకొండలు, వనిత తదితరులు పాల్గొన్నారు.

# సేవారత్న అవార్డు అందుకున్న రామ్మూర్తి



ములుగు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :

తెలంగాణ సారస్వత పరిషత్ హైదరాబాద్ లో స్ఫూర్తి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టు టి న్యూస్ రిపోర్టర్ పోలోజు రామ్మూర్తి కి జాతీయ సేవారత్న నేషనల్ అవార్డు దక్కింది. ఈ మేరకు స్ఫూర్తి సర్వీసు సొసైటీ ఆధ్వర్యంలో ఫిలిం ఛాంబర్ ప్రతాని రామకృష్ణ గౌడ్, సామాజిక సేవకులు గూడూరి చెన్నారెడ్డి, మానవ హక్కుల కమిటీ తెలంగాణ స్టేట్ ప్రసిడెంట్ డా. మొగుళ్ల భద్రయ్య, సంస్థ చైర్మన్ డా. ఆకుల రమేష్ ల చేతుల మీదుగా హైదరాబాద్‌లో అవార్డు అందుకున్నారు. జర్నలిజంలో గత కొన్నేళ్లుగా నిస్వార్థంగా సేవలు అందిస్తున్న రామ్మూర్తి సేవలు గుర్తించిన సంస్థ ఆయనకు ఈ అరుదైన అవార్డు అందించి సత్కరించింది. కాగా అవార్డు అందుకున్న రామూర్తిని కలాం ఫౌండేషన్ అధ్యక్షులు, టిటియు జిల్లా అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్, క లాం ఫౌండేషన్ ఆర్గ నైజింగ్ సెక్రటరీ, పీఆర్టీయుటిఎస్ రాష్ట్ర నాయకులు పెండ్యాల సలేంద్రం, టియుడబ్ల్యుజె సభ్యులాలు, సీనియర్ పాత్రికేయులాలు పెండ్యాల ఇందిరా దేవి అభినందనలు తెలిపారు.

## బీసీల ధర్నాను విజయవంతం చేయండి

ములుగు టౌన్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

బీసీల హక్కుల కోసం డిల్లీలోని జంతర్, మంతర్ వద్ద ఈ నెల 8,9 న చేపట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా కన్వీనర్ పెట్టెం రాజు తెలిపారు. సంక్షేమ సంఘం సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జనాభాలో 60 శాతం ఉన్న బీసీలు రాజకీయంగా వెనుకబడే ఉన్నారని, జనగణనలో బీసీల కులగణన చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా నుంచి అధిక సంఖ్యలో బీసీలు తరలిరావాలని పిలుపునిచ్చారు. బీసీల హక్కులు సాధించే వరకు పోరాటం ఆగదని అన్నారు. ఈ సమావేశంలో కొనువుల సంపత్,సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే సీతక్క




ములుగు టౌన్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

నూతనంగా బాధ్యతలు చేపట్టిన ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలంను ములుగు ఎమ్మెల్యే సీతక్క మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి, చాంద్‌పాషా, చెన్నోజు సూర్యనారాయణ, వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు ఆకుతోట చంద్రమౌళి, బండి శ్రీనివాస్, బొక్క సత్తిరెడ్డి, కొండం రవిందర్ రెడ్డి, దేవ్‌సింగ్, మూడు వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ములుగులో బిజెపి జెండా ఎగురవేద్దాం

**బిజెపి మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్**

వెంకటాపూర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :



ములుగు నియోజకవర్గంలో రానున్న రోజుల్లో బిజెపి జెండా ఎగురవేసేలా కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని బిజెపి వెంకటాపూర్ మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్ అన్నారు. మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో ములుగు నియోజకవర్గ కన్వీనర్ సిరికొండ బలరాం, జిల్లా కార్యదర్శి రవీంధ్ర చారి, పరిశీలకులు హాజరయ్యారు. వెంకటాపూర్ మండల కార్యవర్గ సమావేశం భూక్య జవహర్ లాల్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షే త్రస్థాయి నుంచి బిజెపి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని అన్నారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులతో ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారతదేశం మారుతుందని తెలిపారు. రాష్ట్రంలోనూ కాషాయం జెండా ఎగురవేస్తేనే ప్రతి నిరుపేదకు సంక్షేమ ఫలాలు దక్కుతాయని అన్నారు. నిజాం వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న సిఎం కేసిఆర్ నియంతృత్వ పాలనతో రాష్ట్రం అప్పుల కుప్పలా తయారయిందని రానున్న రోజుల్లో కేసిఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని ఆయన పిలుపునిచ్చారు. భారత రాష్ట్ర సమితి పేరుతో కేసిఆర్ కొత్త నాటకాలకు తెరతీస్తారని అన్నారు. కాంగ్రెస్, తెరాస పార్టీలు తప్పుడు హామీలతో రాష్ట్రంలో పతనావస్తకు చేరాయన్నారు. నిత్యం కార్యకర్తల కష్టసుఖాలను పంచుకునే పార్టీ బిజెపి మాత్రమేనని, బూత్ స్థాయి నుంచి ప్రజల సమస్యల పరిష్కారానికి అండగా ఉండాలని కార్యకర్తలను కోరారు. అనంతరం రైతులకు ఏకకాలంలో లక్ష రూపాయలు రుణమాఫీ, యువతకు నిరుద్యోగ భృతి, అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూం ఇల్లు, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు కారుపోతుల యాదగిరి గౌడ్, అల్లె శోభన్, వైదుగుల తిరుపతి రెడ్డి, బి. వీరస్వామి, తక్కళ్లపల్లి సుమన్ రావు, జి. సంతోష్, కె. రవి, టి. రాజు, కె. భద్రయ్య, జి. సమ్మయ్య, ప్రేమ్ సింగ్, శ్రీను, నరేష్, రమేష్, రాజు, సతీష్, నవీన్, అన్వేష్, సంతోష్, సురేష్ కుమార్, ప్రసాద్ రావు, సునీల్, గణేష్, కుమారస్వామి, కిరణ్ కుమార్, తంగళ్లపల్లి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత వాడలో విద్యుత్ తీగలు తొలగించడంలో ఆంతర్యం ఏంటి ?

**-విద్యుత్ తీగలు తొలగించినప్పుడు విద్యుత్ స్థంబాలు మాత్రం ఎందుకు వదిలేశారు**



మంగపేటరూరల్, ప్రభాతవార్త : మంగపేట మండలం రమణక్కపేట గ్రామంలో విజయరావుపేట కాలనీలో పలు చోట్ల విద్యుత్ తీగలు విద్యుత్ శాఖ అధికారులు కటింగ్ చేసి తీసుకెళ్ళారు. ఆ సంబంధిత లైన్‌లో ఉన్న బాధిత విద్యుత్ వినియోగదారులు తెలిపిన వివరాల ప్రకారం గత కొంతకాలం క్రితం అప్పటి విద్యుత్ శాఖ లైన్మెన్ విద్యుత్ తీగలు కట్ చేసుకుని వెళ్ళారని, అలా కట్ చేసి తీసుకెళ్తున్న సమయంలో ఎందుకు కట్ చేసి తీసుకెళ్తున్నరని తమకు విద్యుత్ సరఫరా ఎలా అని ప్రశ్నించగా .. ఈ లైన్ కింద ఒక్కటే మీటర్ ఉపయోగంలో ఉంది. మిగతావారు కూడా మీటర్ కట్టుకుంటే అప్పుడు కనెక్షన్ ఇస్తాం అని విద్యుత్ తీగలు తీసుకుని వెళ్ళారు. అప్పటి నుండి ఇప్పటివరకు ఎన్నోసార్లు మాకు విద్యుత్ సరఫరా సమస్య ఉందని, దయచేసి మాకు లైన్ కనెక్షన్ ఇవ్వమని ఎంత మొరపెట్టుకున్నా ఇప్పటికి కనికరించి కనెక్షన్ ఇవ్వలేదని, ఇంటి పక్కనే ఉన్న విద్యుత్ స్థంభంకి ఉన్న కనెక్షన్ కట్ చేయడం వలన దాదాపు 200ల మీటర్ల దూరం ఉన్న విద్యుత్ స్థంభంకి కనెక్షన్ తీసుకోవడం జరిగిందని అంతదూరం నుండి విద్యుత్ తీగ కనెక్షన్ లాగడం వలన వేరే వారి ఇంటిపై నుండి విద్యుత్ తీగలు వస్తున్నాయని, అలా రావడం వలన వారు మా ఇంటిపై నుండి తీగలు వెయ్యకూడదని, వారు గొడవ పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేరే విధంగా తీగలు వేయడం వలన అదనంగా ఇంకో 50 మీటర్ల వైరు అందనంగా పడుతుందని, ఇంటి పక్కనే 200ల మీటర్ల దూరంలో ఉన్న విద్యుత్ తీగలు కట్ చేయడం వలన మాకు 200ల మీటర్ల విద్యుత్ తీగలు అవసరం పడుతున్నాయని, అంత దూరం నుండి విద్యుత్ తీగలు వేయడం వలన మధ్యలో ఉన్న పెద్ద పెద్ద వక్షాలకు తగిలి వర్షాకాలం, ఎండాకాలం వచ్చే గాలుల వలన వృక్షాలు అటు ఇటు ఊగి తీగలు తెగిపోతున్నాయని, మరి వర్షాకాలం విద్యుత్ అంతరాయం పెద్ద సమస్యగా మారుతుందని ఆందోళన చెందుతున్నాడు. ఒకటే మీటరు ఉపయోగంలో ఉందని, తీగలు కట్ చేసి తీసుకెళ్ళిన విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ స్థంబాలను ఎందుకు వదిలేశారు .. ? మరి వాటిని కూడా తీసుకెళ్లచ్చుగా ..? విద్యుత్ తీగల అయితే వేరొక చోట ఉపయోగించవచ్చని అదేవిద్యుత్ స్థంభం తీసుకెళ్ళాలి అంటే అది తవ్వి తీసుకెళ్ళాలి .. ఇదంతా మళ్లీ ఖర్చుతో కూడుకున్నదని విద్యుత్ స్థంబాలను మాత్రం వదిలేసి తీగలను తీసుకెళ్ళారు. ఈ సమస్యపై విద్యుత్ అధికారులను ప్రశ్నించడానికి భయంగా ఉంది. కరోనా సమయంలో లాక్‌డౌన్ అమలులో ఉన్నప్పుడు విద్యుత్ అధికారి నిబంధనలకు విరుద్ధంగా బయట తిరుగుతున్నాడని పోలీసు శాఖ వారు అతనిపై చర్యలు తీసుకోగా వారు పోలీసు స్టేషన్ విద్యుత్ సరఫరా నిలిపివేశారు. పోలీసు వారికే విద్యుత్ నిలిపివేసిన వారు మాలాంటి దళిత సామాన్యులం విద్యుత్ శాఖ అదికారిని ప్రశ్నిమే మాకు విద్యుత్ ఇక ఇవ్వరేమో అని భయంతో వారిని గట్టిగా ప్రశ్నించలేకపోతున్నాం అనే భయానికి గురువుతున్నారు. ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి సారించి తిరిగి విద్యుత్ తీలు కనెక్షన్ ఇప్పించి విద్యుత్ సమస్యను పరిష్కరించాలని విజయరావుపేట కాలనీకి చెందిన దళిత బాధితులు ఉన్నత అధికారులను కోరుతున్నారు.

**-విద్యుత్ తీగలు కట్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి**
**-బాధితుడు తోకల నర్సింహారావు**



విద్యుత్ తీగలు తీసుకెళ్ళడం వలన ఇంటి పక్కనే ఉన్న విద్యుత్ స్థంబానికి విద్యుత్ లేక సరఫరా లేక దూరంగా ఉన్న విద్యుత్ స్థంబం నుండి తీసుకోవడం జరిగింది. ఇలా దూరంగా ఉన్న విద్యుత్ స్థంభాల నుండి సరఫరా తీసుకోవడం కొరకు నాకు రూ.250 మీటర్ల విద్యుత్ తీగ అదనంగా అవసరం. రోజువారీ కూలీకి వెళ్ళే మాపై ఇలా అధికారులు భారాలు పెట్టడం వలన కుటుంబం గడవడానికి భారంగా మారుతుంది. అంతేకాకుండా వర్షాకాలంలో వచ్చే గాలి వానలకు, ఎండాకాలం గాని దుమ్ములకు చెట్లు అటూ ఇటూ ఊగి విద్యుత్ తీగ తెగి ఇబ్బందులకు పాలువుతున్నాము. ఏదైనా ప్రాణ నష్టం జరిగితే ఎవరు మాకు దిక్కు. దీనంతటికి మూలమైన విద్యుత్ తీగలు కట్ చేసి తీసుకెళ్ళిన వారిపై ఉన్నత అదికారులు చర్యలు తీసుకోవాలని. మాకు విద్యుత్ కనెక్షన్ ఇప్పించాలని కోరుతున్నాను.

# పాదయాత్రను విజయవంతం చేయండి




గార్ల, ఫిబ్రవరి4 ప్రభాతవార్త: బయ్యారంలో ఉక్కుపరిశ్రమను ఏర్పాటు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టి ఆద్వర్యంలో బయ్యారం నుండి హైదరాబాద్ వరకు జరిగే నిర్వహించే ఎర్రదండు లాంగుమార్చ్ పాదయాత్రను విజయవంతం చేయాలని మహబూబాబాద్ జిల్లా అద్యక్షులు బి.విజయసారథి కోరారు. శనివారం స్థానిక పార్టి కార్యాలయంలో దార్లనగేష్ అద్యక్షతన ఏర్పాటు చేసిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. బిజెపి కేంద్రప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8యేండ్లు కావస్తునా తెలంగాణ విభజన హామీలు, బయ్యారం ఉక్కపరిశ్రమ, కాజీపేట రైల్వేకోచ్ ప్యాక్టరీ, ములుగు గిరిజన యూనివర్శిటీ హామీలను అమలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రప్రభుత్వం పోడురైతులకు హక్కుపత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విభజన హామీలు అమలు చేయాలని సిపిఐ ఆద్వర్యంలో బయ్యారం నుండి హైదరాబాద్ వరకు తలపెట్టనున్న ఎర్రదండు లాంగ్‌మార్చ్ మహాపాదయాత్రలో వేలాది తరలి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర ఉపాద్యక్షులు ఏపూరి బ్రహ్మం, సిపిఐరాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, మండల కార్యదర్శి జంపాల వెంకన్న, నాయకులు సారిక శ్రీనివాస్, రాగంరమేష్, కృష్ణమూర్తి, మాగం లోకేష్, ధరావత్‌వీరన్న, ఇరుగు వెంకటేష్, ధూపాటి జనార్ధన్, బైరోజు శ్రీనివాస్, చిరుమర్తి నాగరాజు, పచ్చిపాల నాగయ్య, దూపాటి పురుషోత్తం, రాగంరాము, శివ, ప్రవీణ్, తదితరులున్నారు.

## జనం నుండి వనం చేరిన సమ్మక్క సారలమ్మలు



కన్నాయిగూడెం, ప్రభాతవార్త :: కన్నాయి గూడెం మండలంలో ఐలాపూర్‌లో గత నాలుగు రోజులుగా జరుగుతున్న శ్రీసమ్మక్క సారలమ్మ జాతర ఘనంగా ముగిసింది. సమ్మక్క పూజారి మల్లెల రవి మాట్లాడుతూ .. సమ్మక్క సారలమ్మల జాతరకు రూ.3లక్షల జనాభా పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారన్నారు. అనంతరం పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు అమ్మవార్లను వనంలో విడిచిపెట్టారు.ఈ కార్యక్రమంలో పూజారి మల్లెల యాదగిరి, రాఘవయ్య, లక్ష్మయ్య, శివ, వడ్డెల కుర్శం చొక్కారావు, రాంబాబు, వినోద్, వెంకటయ్య, పెసా కార్యదర్శి ఆలం నాగేష్, యూత్ అధ్యక్షులు పీరిల సురేష్, కోడె సుధాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ మహమ్మారిని తరిమికొడదాం




ప్రభాతవార్త, పోచమ్మమైదాన్: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా క్యాన్సర్‌పై అవగాహణ కార్యక్రమం వరంగల్‌లోని దామెర ప్రాంత పరిధిలో ఉన్న ప్రతిమ క్యాన్సర్ హాస్పటల్‌లో డాక్టర్ బోయినపల్లి ప్రతీక్ డైరెక్టర్ ఆఫ్ ప్రతిమ హాస్పటల్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ వారు నిర్వహించిన, క్యాన్సర్ అవగాహణ సదస్సుకు విశిష్ట అతిథిగా విచ్చేసిన జిల్లా ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి లీగల్ అథారిటీ సెక్యూర్స్ చైర్మన్ వరంగల్ రాధాదేవి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రపంచం మొత్తం ఎదుర్కొంటున్న మహమ్మారి క్యాన్సరని ఇప్పుడున్నటువంటి జీవిన విధానం ఆహారపు అలవాట్లు అధిక ఒత్తిడి, రసాయన ఎరువుల వాడకం, జంక్ ఫాస్ట్ ఫుడ్స్, ఇలాంటివెన్నో కారణాల వల్ల క్యాన్సర్ ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని, ఎన్నో రకాల క్యాన్సర్లను తొలిదశలో గుర్తిస్తే నివారించవచ్చని డాక్టర్లు చెప్తున్నారని వివరించారు. ఇప్పుడు వరంగల్‌లో ప్రపంచస్థాయిలో అత్యాధునిక సదుపాయాలతో అనుభవాజ్ఞులైన వైద్య నిపుణులతో కూడిన ఇంత పెద్ద ఆస్పత్రి రావడం మన వరంగల్ ప్రజల అదృష్టమని ఈ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం రోజున ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ వారు ప్రజలకు క్యాన్సర్‌పై అవగాహణ కల్పించడంతోపాటు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం అభినందించదగిన విషయమని ఆమె కొనియాడారు. ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్, మెడికల్ ఆంకాలజిస్ట్ రాహుల్ నారాయణ మద్ది మాట్లాడుతూ క్యాన్సర్ అనేది శరీరంలోని సాధారణ కణాల సమూహంలో మార్పులు అనియంత్రిత, అసాధారణ పెరుగదలకు దారితీసినప్పుడు సంభవించే ఒక వ్యాధని, ఇది కణుతులను ఏర్పరుస్తుందని, ఈ కణుతులు పెరగడం ద్వారా సాధారణ కణజాలంలోకి, రక్తప్రవాహం శోషరస వ్యవస్థల ద్వారా శరీరంలోని ఇరత భాగాలకు వ్యాప్తి చెందుతాయని, జీర్ణ నాడీ, ప్రసరణ వ్యవస్థలను ప్రభావితం చేయవచ్చు, శరీర పనితీరు ప్రభావితం చేసే హార్మోన్లను విడుదల చేయవచ్చని ఆయన తెలియజేవారు. అదేవిధంగా క్యాన్సర్‌లోని రకాలను గురించి మాట్లాడుతూ, క్యాన్సర్ కణితులను మూడు గ్రూపులుగా విభజించవచ్చని అన్ని రకాల క్యాన్సర్లు ప్రాణాంతకం లేదా ముందస్తు క్యాన్సర్లని అలాగే అన్ని రకాల క్యాన్సరు ప్రాణాంతకం కావని, ముందుగానే తెలుసుకుంటే నివారించవచ్చని తెలిపారు. క్యాన్సర్‌ను ఎలా గుర్తించాలనే అంశం పై ప్రతిమ క్యాన్సర్ ఇన్సిట్యూట్ డైరెక్టర్ సర్జికల్ ఆంకాలజిస్ట్, డాక్టర్ అవినాష్ తిప్పని మాట్లాడుతూ రొటీన్ స్క్రీనింగ్ లాంటి సీటీఎంఆర్ఐ న్యూక్లార్, బోన్‌స్కాన్, అల్ట్రా సౌండ్ మొదలైన స్కానింగ్‌ల ద్వారా ముందస్తుగా క్యాన్సర్‌ను గుర్తించడం వీలవుతుందని చెప్పారు. ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ అత్యాధునిక సాంకేతికతతో ఏర్పాటు చేయబడిందని ఇందులో ట్రిపుల్ ఎఫ్ టెక్నాలజీ కలిగిన ఐఎంఆర్టీ, ఐజీఆర్టీ, వీఎంఏటి, ఎస్ఆర్ఎస్, ఎస్బీఆర్టీ, రేడియేషన్, బ్రేకిథెరపీ, టైమ్ ఆఫ్ ఫ్లైట్ టెక్నాలజీతో కూడిన పెట్ సిటీ స్కాన్, రొమ్ము క్యాన్సర్ వైద్యం కోసం 3డి డిజిటల్ మెమోగ్రామ్ స్టీరియోటాక్టిక్ బయాప్సీ, కార్ల్‌స్టోర్జ్ రుబినా 3డీ-4కే ఐసిజి లాపరోస్కోఫ్‌తో కూడిన స్టేట్ ఆఫ్ ఆర్ట్ మాడ్యులార్ ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్, ఎండో ఆల్ట్రాసౌండ్, న్యారో బ్యాండ్ ఇమేజింగ్, ఏండోస్కోపి, ఇఆర్‌సిపి అని తెలియపరిచారు. ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా అవగాహణ కల్పించడం మాకు ఎంతగానో సంతోషంగా ఉందీ, ఇటువంటి అవగాహణ కార్యక్రమాలు నిర్వహించడంలో మా ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఎప్పుడు ముందుంటుందని, భవిష్యత్తులో ఇటువంటి అవగాహణ కార్యక్రమాలను మరిన్ని నిర్వహిస్తామని డాక్టర్ అవినాష్ తిప్పని అన్నారు. ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ నిర్వహించిన ఈ క్యాన్సర్ అవగాహణ సదస్సుకి జె. ఉపేందర్ రావు సీనియర్ సివిల్ జడ్జ్, కమ్ సెక్రటరీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్, ఎం. కృష్ణమూర్తి ప్రిన్సిపల్, జిల్లా అండ్ సెషన్స్ జడ్జి కమ్ చైర్మన్, జిల్లా న్యాయ సేవల అథారిటీ గౌరవ అతిథులుగా హాజరయ్యారు. ఈ అవగాహణ సదస్సులో డాక్టర్ హర్షిని ఇండోవెన్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ సుమిత్ర, డాక్టర్ వినీత్, డాక్టర్ అనిల్ జంపాని, డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, డాక్టర్ హజరత్ నంద్యాల, డాక్టర్ అభినవ్ క్యాన్సర్ అవగాహణపై ప్రసంగించారు. ఈ సదస్సుకు ప్రముఖ వైద్య కళాశాలల నుంచి విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# కమ్యూనిజం అంటేనే ప్రజలకు సేవ చేసే పార్టీ

**..రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు**

**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 04:**

కమ్యూనిజం అంటేనే పేద ప్రజలకు సేవ చేసే పార్టీ అని రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివ రావు అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మూడు రోజుల శిక్షణా శిభిరాలకు హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ పుట్టక ముందే హిందుత్వం ఉందని మతాన్ని అడ్డు పెట్టుకుని అధికారం చలాయిస్తుందని భారత దేశం విభిన్న జాతులకు వర్గాలకు నిలవైన అతి పెద్ద ప్రజాస్వామ్యం అని అన్నారు. హిందూత్వం 2000 ఏళ్ల సంవత్సరంలో సంధూ నధీ తీర ప్రాంతంలో పుట్టిందని బిజెపి వచ్చాక హిందుత్వం పుట్టలేదని కార్పోరేట్ సంస్థలకు రెడ్ కార్పెట్ వేయడం మాత్రమే బిజెపికి తెలిసిన విధ్య అని అన్నారు. రాన్ను ఎన్నికల్లో ఏ పార్టీతో పొత్తులు ఉండవని కమ్యూనిస్టు పార్టీ అంటేనే పేవా పార్టీ అని గ్రామ గ్రామాన ప్రజలను కలుపుకుని రాష్ట్రంలో అధిక సీట్లు గెలుచుకుంటామని అన్నారు. ప్రభుత్వాలు వెంటనే ఇండ్లు లేని వారికి ఇండ్లు కట్టించి ఇవ్వాలని లేకుంటే రానున్న రోజుల్లో కేంద్ర రాష్ట్రాలపై పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.




ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కెళ్ల పల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య, జిల్లా సహాయ కార్యదర్శి టి.బిక్షపతి, మద్యల ఎల్లేష్, శ్రీనివాస్, మంద సధాలక్ష్మి, మహిళా జిల్లా కార్యదర్శి మంచాల రమాదేవి, మండల కార్యదర్శి ఉట్కూరి రాములు, నిమ్మల మనోహర్, కె.లక్ష్మణ్, భాష బోయిన సంతోష్, వివిద గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పొద్దుతిరుగుడు పంటపై క్షేత్రస్థాయి సందర్శణ

**వేలేర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 04:**

కృషి విజ్ఞాన కేంద్రం మామునూర్ వ్యవసాయ శాస్త్రవేత్తల బృంధం ప్రధాన శాస్త్రవేత్త డా.రాజన్న ఆద్వర్యంలో హన్మకోండ జిల్లా వేలేరు మండలంలోని కన్నారం గ్రామంలో సామూహిక ప్రదమ శ్రేణి ప్రదర్శనలో బాగంగా పొద్దుతిరుగుడు పంటల్లో క్షేత్రస్థాయి ప్రథర్శన నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ కన్నారం గ్రామంలో ప్రస్థుతం పొద్దు తిరుగుడు పంట మొగ్గ నుండి పువ్వు వికంశించే దశలో ఉందని ఈ దశలో నీటి తడులు ఇవ్వవలసిందని బోరాన్ రెండు




గ్రాములు లీటరు నీటిని కలిపి పిచికారి చేయాల్సి ఉందని సూచించారు. పంటలో ఆకు పచ్చ తెగులు వేరు కుల్లు తెగులు కొన్నిపంటలలో ఆకు తినే లద్ది పురుగు ఉధృతి గమనించారు. ఆకు మచ్చ తెగులు నివారనకు ప్రోపికోనోజల్ అనే రసాయన మందును లీటరు నీటికి ఒక గ్రాము కలిపి పిచికారి చేయాలని అన్నారు. వేరు కుళ్ళ ఆశించిన మొక్కలను పీకేసి కాల్చేయాలని వయ్యారి భామ కలుపు ఎక్కువగా గమనించడం జరిగిందని దీని వలన నెక్రోసిస్ అనే వైరస్ తెగులు ఆశించే ప్రమాదం ఉందని రైతులకు అవడాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కెవికె సేద్య విభాగం శాస్త్ర వేత్త డా.సౌమ్య, సస్య రక్షణ శాస్త్ర వేత్త డా.రాజు, స్థానిక వ్యవసాయ విస్తరన అధికారి బాబు, రైతు కోఆర్డినేటర్ కొమురయ్య, రైతు సమన్వయం సంఘం అధ్యక్షుడు వడ్డెపల్లి శ్రీను, ఆదర్శ రైతు మాచర్ల చందర్, రైతులు సదానందం, మల్ల నర్సింహులు తదితరులు నాల్గొన్నారు.

# మోడల్ పాఠశాల భవనంపై నుంచి కింద పడ్డ బాలుడు



**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 04:**

మండలంలోని గ్రామ శావారులో ఉన్న మాడల్ స్కూల్‌లో ఆరవ తరగతి చదువుతున్న గబ్బెట అఖిల్ ఉదయం ఎప్పటిలాగానే 8:30 గంటలకు ప్రభుత్వ బస్సులో పాఠశాలకు చేరుకోగా దగ్గర్లో ఉన్న చేగు చెట్టు ఎక్కి సండ్లను కోస్తున్న సమయంలో కాలు జారి కింద పడ్డాడని స్నేహితులు తెలిపారు. కింద పడ్డ అఖిల్‌ను వెంటనే ప్రభుత్వ హాస్పత్రికి 108లో తరలించారు. వైధ్యులు తెలిపిన వివరాల ప్రకారం తలలో ఒక బోన్ విరిగిందని సర్జరీ చేయాల్సి ఉందని కుటుంబ సభ్యలకు తెలియజేశారు. ఈ విషయంపై పాఠశాల ప్రిన్సిపాల్‌ను భయ్యా సునీతను వివరణ కోరగా స్కూల్ టైంలోపే అందరూ విధ్యార్థులు వచ్చారని ఎవరూ లేని సమయంలో బాలుల చెట్లు ఎక్కి పండ్లు కోస్తున్నారని పలుమార్లు హెచ్చరించామని అన్నారు. విషయం తెలుసుకున్న ఎంఈవో హాస్పత్రికి వెల్లి బాలున్ని పరమార్శించి వైధ్య బృంధంతో చర్చించారు. బాలుడు త్వరగానే కోటుకుని ఇంటికి రావాలని గ్రామస్థులు తోటి విధ్యార్థులు ఉపాధ్యాయులు కోరుకున్నారు.

## బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటి అద్యక్షుడికి ఎమ్మెల్యే పరామర్శ

**నడికూడ,ప్రభాతవార్త:**



బీఆర్ఎస్ కార్యకర్త నడికూడ గ్రామ కమిటి అద్యక్షుడు నారగాని శ్రీనివాస్ అస్వస్తకు గురై హన్మకొండలోని ప్రవైట్ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నందున ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాస్పటల్‌లో పరామర్శించారు.శ్రీనివాస్ ఆరోగ్య పరిస్తితిపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.బ్రేయిన్‌లో బ్లడ్‌క్లాట్ అయినందున మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఎమ్మెల్యే చల్లా పేర్కొన్నారు.ఎమ్మెల్యే వెంట నడికూడ మండల అద్యక్షుడు దుర్శెట్టి చందు మరియు నాయకులు ఉన్నారు.

## సమ్మక్క సారక్క తల్లులు సల్లంగా చూడండి

**-రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి**

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**



బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి శనివారం ఇటీవల జరుగుతున్న సమ్మక్క సారలమ్మ మినీ జాతరలో భాగంగా అమ్మవార్లను దర్శించుకుని తన మొక్కుబడులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసియాలోనే అతిపెద్ద జాతరని అమ్మవార్ల ఆశీస్సులు, కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రజలంతా తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష బైకులు ఇవ్వకుంటే అసెంబ్లీని ముట్టడిస్తాం

**..లక్ష బైకులు, కార్మిక బోర్డ్ చైర్మన్‌ను వెంటనే ప్రకటించాలి**

**..మంత్రి మల్లారెడ్డికి చిత్త శుద్దీ ఉంటే అమలు చేయాలి**

**..బిఎన్ఆర్‌కెఎస్ రాష్ట్ర కార్యదర్శి పంకెర్ల కుమారస్వామి**

**మామునూర్ ప్రబాతవార్త ఫిబ్రవరి 04:**



భవన నిర్మాణంలో పనిచేసే కార్మికులు తెలంగాణ ఉధ్యమంలో ప్రముక పాత్ర పోషించారని అన్ని రాజకీయ పార్టీలకు తెలిసిన విషయమేనని కాని నిర్మాణ రంగాల కూలీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరిచాయని బిఎన్ఆర్‌కెఎస్ రాష్ట్ర కార్యదర్శి పంకెర్ల కుమారస్వామి అన్నారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2022 ఫిభ్రవరిలో అసెంబ్లీ సాక్షిగా కార్మిశాఖ మంత్రి వర్యులు మల్లారెడ్డి నిర్మాణరంగాల కార్మికులకు లక్ష భైకుల ఇస్తామని ప్రకటించారని ఈ రోజు ఆమాటే గుర్త చేస్తున్నామని అన్నారు. ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో కార్మికుల సంక్షేమం కోరుకునే నాయకుడు అయితే కార్మిక రంగాల వారికి లక్ష భైకులు అందించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెయ్యికోట్లతో కార్మిక బోర్డునుండి పిడి అకౌంట్స్ మార్చుకుని వాడుకుంటుందని రాష్ట్రం ఏర్పడిన నుండి ఇప్పటి వరకు బోర్డు చైర్మన్‌ను నియమించ లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కార్మికుల పట్ల ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందని కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతున్నా పట్టించుకునె పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులపై చిత్త శుద్దీ ఉంటే కార్మికుల సంక్షమ బోర్డును వెంటనే ప్రకటించాలని లక్ష భైకులు కార్మికులకు ఇవ్వాలని లేకుంటే మంత్రి మల్లారెడ్డి తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే అన్ని కార్మిక రంగాల నాయకులను కార్మిక కుటుంబాలను కలుపకుని ఉధ్యమాలు చేపడుతామని హెచ్చరించారు.

## ఆదర్శ పాఠశాలను సందర్శించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు



**భీమదేవరపల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 04:**

మండల కేంద్రం ముల్కనూర్ గ్రామంలోని ఆధర్శ పాఠశాలను శనివారం అధికారులు, ప్రజా ప్రతినిధులు స్థానిక సర్పంచ్ మాడుగుల కొంరయ్య ఆద్వర్యంలో జడ్పిటిసి వంగ రవి, ఎంపిడివో ఎల్ బాస్కర్ సంధర్శించారు.సంధర్బంగా పాఠశాలలోని సమస్యలను వారికి సర్పంచ్ పాఠశాల ప్రిన్సిపాల్ బండి కుమార్‌లు అధికారులకు నాయకులకు వివరించారు. ఎంట్రన్స్ ఫ్లోరింగ్, వంటశాల గదులు, టాయిలెట్ల శభ్రతపై వెంటనే పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారని తెలిపారు.

## ముల్కనూర్‌లో ప్రారంభం అయిన మినీ సమ్మక్క సారలమ్మ జాతర

**భీమదేవరపల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 04:**

మండల కేంద్రంలో అంగరంగ వైభంగా ముల్కనూర్ గ్రామంలో మినీ సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం అయ్యింది. గత 43 సంవత్సరాలుగా ఈ జాతర నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతరకు సిద్దీపేట్, హైద్రాబాద్, కరీంనగర్, హుజురాబాద్ తదితర గ్రామాల నుండ భక్తులు ధర్శించుకుని మొక్కులు చిల్లంచుకుంటారు. ఈ మినీ జాతరను దర్శించుకోడినకి వస్తున్న భక్తులకు అన్ని రకాల వసతులు అదికారులు స్తానిక ప్రజా ప్రతినిదులు కల్పించారు.

# జనగామ వార్త

## క్యాన్సర్‌పై న్యాయవిజ్ఞాన సదస్సు

*జనగామ టౌన్, ఫిబ్రవరి4 (ప్రభాతవార్త) :* ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జనగామ జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.శైలజ ఆదేశానుసారం జిల్లా కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి పి.ఆంజనేయులు ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ ఆస్పత్రిలో క్యాన్సర్‌పై న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్యాన్సర్ రాకుండా నివారణ, క్యాన్సర్ బాధితులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియచేశారు. నివారణలో భాగంగా సిగరెట్, గుట్కా, మాదకద్రవ్యాలకు, మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.సుగుణాకర్‌రాజు ఆస్పత్రిలో క్యాన్సర్ వైద్యంగురించి, సేవల గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు డాక్టర్లు, చీఫ్ లీగల్ ఎడ్ డిఫెన్స్ మంచాల రవీందర్, ఎంఎస్ ఇట్టబోయిన జ్యోత్స్న, రాగల్ల శ్రీహరి, పారలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో బార్ అసోసియేషన్‌లో జిల్లా జడ్జి, జిల్లా కార్యదర్శి న్యాయవాదులతో లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం గురించి సూచనలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.



## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

*పాలకుర్తి, ఫిబ్రవరి4 (ప్రభాతవార్త) :*



రైతుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని ఎంపీపీ నల్లనాగిరెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని తొర్రూరు గ్రామ పరిధిలోని చుట్టుపక్కల గ్రామాలకు చెందిన రైతులు లో ఓల్టేజి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దయాకర్‌రావు దృష్టికి తీసుకెళ్లడంతో ప్రత్యేక చొరవ తీసుకుని రూ.2.48కోట్లతో తొర్రూరు గ్రామంలో 33/11కెవి సబ్‌స్టేషన్ మంజూరు చేశారన్నారు. సమావేశంలో జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి.మదార్, సర్పంచ్ వి.యాకాంతరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, పార్టీ మండల అధ్యక్షుడు పి.నవీన్, దేవస్థానం చైర్మన్ రామచంద్రయ్యశర్మ, మాచర్ల ఎల్లయ్య, పాముశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**-సిహెచ్‌వో కిషన్‌రావు**



*స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి4 (ప్రభాతవార్త) :* వైద్యశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండవ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమ్యునిటి హెల్త్ ఆఫీసర్ కిషన్‌రావు కోరారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో చిన్నపిల్లలకు ప్రాణాంతకమైన వ్యాధుల నివారణ కొరకు విడతల వారిగా ఇచ్చేటీకాలకార్యక్రమాన్ని శనివారం ఆయన తనిఖీచేశారు. ఈసందర్భంగా కిషన్‌రావు మాట్లాడుతూ చిన్నపిల్లలకు ఇమ్యునైజేషన్ పెంచేందుకు తల్లిదండ్రులు విడతల వారిగా టీకాలను పిల్లలకు ఇప్పించాలన్నారు. అలాగే రాష్ట్ర కంటివెలుగు కార్యక్రమంలో కళ్లను పరీక్షలు చేయించుకున్న వారికి వెంటనే కంటిఅద్దాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తాటికొండ గ్రామ ఉప ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమంలో గ్రామపరిధిలోగల వివిధ గ్రామ ప్రజలు ఉచిత కంటిపరీక్షలు చేయించుకుని కంటిచూపుకొరకు సరైన అద్దాలను ఉచితంగా పొందాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోవింద ఆనందం, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, ఏఎన్ఎం చల్లఉమాదేవి, ఆశావర్కర్లు, కారోబార్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 8నుంచి ప్రజాపంపిణీ బియ్యం పంపిణీ

*జనగామ, ఫిబ్రవరి4 (ప్రభాతవార్త) :* జిల్లాలో ప్రజాపంపిణీ బియ్యాన్ని ఈనెల 8వ తేదీనుంచి పంపిణీ చేయబడుతుందని డీసీఎస్‌వో ఎం.రోజారాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జనగామ జిల్లాపరిధిలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పీడీఎస్ బియ్యాన్ని ఈనెల 8వ తేదీనుంచి రేషన్‌కార్డు దారులకు పంపిణీ చేయబడుతుందని ప్రకటనలో పేర్కొన్నారు. రేషన్‌కార్డుదారులు, ప్రజలు గమనించాలని ఆమె కోరారు.

## పసిపిల్లలకు పౌష్టికాహారం అందించాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి4 (ప్రభాతవార్త) :*



పోషణ అభియాన్‌లో భాగంగా పోషణ మాసాన్ని పురస్కరించుకుని మండలంలోని శివునిపల్లి గ్రామంలో ఐదవ అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ గుర్రం సరోజ ఆధ్వర్యంలో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఈవో చిరంజీవి ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నపిల్లలకు అన్నప్రాసన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన ఆహారాన్ని తల్లులు బిడ్డలకు అందించాలన్నారు. పిల్లలకు అన్నిరకాల పోషకాలు అందుతున్నాయా చూసుకోవాలని, కొంచెం కొంచెం ఆహారాన్ని ఎక్కువసార్లు అందించాలన్నారు. అంగన్‌వాడీ టీచర్ మాట్లాడుతూ బిడ్డకు పుట్టినప్పటి నుంచి ఆరునెలల వరకు తల్లిపాలు ఎంతోప్రాముఖ్యమో ఏడోనెల పడగానే అనుబంధ ఆహారం పెట్టడమే అంతే ముఖ్యమని తెలిపారు. కార్యక్రమంలో మాజీ వార్డుసభ్యుడు కుసుమ నవీన్, హెల్పర్ గుర్రం యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శివశ్రీ డా.పండరి శివశంకర్‌శాస్త్రీకి భారతీయ సేవారత్న అవార్డు

*బచ్చన్నపేట, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :*



కొడ్వటూరు సిద్దుల గుట్టకు చెందిన త్రిస్వర్ణ కంకణదారులు శివశ్రీ డాక్టర్ పండరి శివశంకర్ శాస్త్రీ స్ఫూరినత సర్వీస్ సొసైటీ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శివశ్రీ డాక్టర్ పండి శివశంకర్ శాస్త్రీకి భారతీయ సేవారత్న అవార్డును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ చైర్మన్ రామకృష్ణగౌడ్, స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఆఫ్ ఇండియా చైర్మన్ ఆకుల రమేష్ సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బీఎన్ఆర్‌కెఎస్‌నాయకులు

*రఘునాథపల్లి, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :*



మండలకేంద్రానికిచెందిన భవన నిర్మాణ కార్మికుడు గండికోట సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతిచెందాడు. మృతిచెందిన కార్మికుడు సమ్మయ్య మృతదేహంపై బీఎన్ఆర్‌కెఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాసమల్ల కొమురయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో జనగామ జిల్లా అధ్యక్షుడు వాతాల యాదగిరి, కోశాధికారి తూడి అంజయ్య, కార్యదర్శి చిన్నపాక రత్నం, పల్లపు మురళి, పల్లపు మహేందర్, గండికోట సమ్మయ్య, గండికోట చిన్నసాంబయ్య,శేఖర్, నరసింహులు, పెద్దయ్య,

## భూమి విషయంలో మోసం చేసిన వ్యక్తిని అరెస్టుచేసిన పోలీసులు

*రఘునాథపల్లి, ఫిబ్రవరి4 (ప్రభాతవార్త) :* జనగామ జిల్లా ఎర్రగొల్లపహాడ్‌కు చెందిన హనుమండ్ల కిరణ్‌రెడ్డి అనే వ్యక్తి తాను అమెరికా వెళ్లడంకోసం రెవెన్యూరికార్డులు అవసరం ఉందని చెప్పి మండలంలోని మేకలగట్టు గ్రామపంచాయతీ పరిధిలోగల నక్కబొక్కల తండాకుచెందిన కొంతమంది రైతుల వద్దనుంచి రెవెన్యూ రికార్డు చేయించుకుని రైతులను మోసగించి ఆ రికార్డుల్ని మళ్లీ హైదరాబాద్‌కు చెందిన మల్లికార్జునరావు అనే వ్యక్తికతకి రికార్డుచేసి అతనికి భూమిని చూపించకుండా మోసపూరితంగా వ్యవహరించి తప్పించుకుని తిరుగుతున్న కిరణ్‌రెడ్డినడపై బాధితు ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకున్న పోలీసులు శనివారం అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇతనిపై గతంలో రైతులు ఇచినవన ఫిర్యాదు మేరకు మరో రెండుకేసులు సైతం నమోదై ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్రతీ కార్యకర్తకు కాంగ్రెస్ అండగా ఉంటుంది

*బచ్చన్నపేట, ఫిబ్రవరి4 (ప్రభాతవార్త) :*



ప్రతీ కార్యకర్తలకు, నాయకులకు కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుందని పార్టీ మండల అధ్యక్షుడు వంచ వెంకట్‌రెడ్డి అన్నారు. కార్యకర్తలను ఆదుకుంటున్న మాజీ టీపీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య ఇటీవల మరణించిన తమ్మడపల్లి గ్రామనివాసి కాంగ్రెస్ కార్యకర్త మోత్కూరు యాదగిరి, నక్కవానిగూడెం బొట్టు రామమ్మలకు బియ్యం పంపిణీ చేసి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కిసాన్‌స్టేట్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, అల్వాల ఎల్లయ్య, సానికరాజు,బోడబట్ల ఐలయ్య, పట్టణ అధ్యక్షుడు మహాత్మాచారి, నిమ్మకరుణాకర్‌రెడ్డి, అబ్బసాని కుమార్, కొయ్యడ శ్రీనివాస్, జంగిలి నరేష్, లక్కుర్సు వెంకటేశ్, రాజు, హరీస్, శ్రీనివాస్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారునికి ఆర్థికసహాయం అందచేత

*రఘునాథపల్లి, ఫిబ్రవరి4 (ప్రభాతవార్త) :*



మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన యువ క్రీడాకారుడు కళ్లెం నవీన్ గత సంవత్సరం డిసెంబరులో జనగామ మినీస్టేడియంలో జరిగిన ఇంటర్ డిస్ట్రిక్ట్ అండర్ 16 సంవత్సరాల వయసు విభాగంలో 1600మీటర్ల పరుగుపందెంలో మొదటిస్థానంలో నిలిచి జాతీయస్థాయికి ఎంపికయ్యారు. కాగా, నవీన్ కుటుంబ ఆర్థిక పరిస్థితులు సరిగా లేకపోవడంతో జాతీస్థాయి పోటీల్లో పాల్గొనడానికి వెళ్లే స్థోమత లేదనే విషయం తెలుసుకున్న వెల్ది ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రూ.2500, మోడల్‌స్కూల్ ఉపాధ్యాయులు రూ.2వేలు అందచేశారు. ప్రస్తుతం నవీన్ వెల్దిలోని మోడల్‌స్కూల్ లో ఇంటర్ ప్రథమసంవత్సరం అభ్యసిస్తున్నందున స్వయంగా ఉపాధ్యాయులు శాలువా, మెమెంటోతో సత్కరించారు. జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనడానికి వెళ్లే క్రీడాకారుడికి ఆర్థికసహాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

# కాటారం వార్త

## ఉపాధి కూలీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

**-చిట్యాల ఎంపిడిఓ రామయ్య**

చిట్యాల, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు కల్పించే పనులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ రామయ్య అన్నారు. మండలంలోని వెంచరామి, జడల్‌పేట గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచ్‌ల అధ్యక్షతన ఉపాధి హామీ పనులపై అవగాహన కల్పించారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో చేపట్టే పనుల వివరాల ఆధారంగా కూలీ పనులు కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. నిర్దేశించిన పనులను పూర్తి చేయాల్సి ఉంటుందని చెప్పారు.



కూలీలకు సకాలంలో డబ్బులు అందేలా చూడాలని ఎంపిడిఓ సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏపిఓ అలీమ్, సర్పంచ్‌లు రత్నాకర్ రెడ్డి, మల్లేష్, పంచాయతీ కార్యదర్శులు, మేట్లు, కూలీలు పాల్గొన్నారు.

## జాతరకు రావాలని ఆహ్వానం

కాటారం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి ఇంటికి వెళ్లి సమ్మక్క-సారలమ్మ జాతరకు నారాయణ రెడ్డి రావాలని మహాముత్తారం మండలం బోర్లగూడెం వాసులు ఆహ్వానం పలికారు. గ్రామ ప్రజలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకునే సమ్మక్క-సారలమ్మ జాతరకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఈమేరకు ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం దేవాలయం అభివృద్ధి కోసం వ్యక్తిగతంగా సొంతంగా విరాళం అందజేశారు. కార్యక్రమంలో బోర్లగూడెం సర్పంచ్ గంట వనజ, పిఏసిఎస్ డైరెక్టర్ సుజాత, సమ్మక్క-సారలమ్మ ఆలయ ఛైర్మన్ మల్లేష్, వైస్ ఛైర్మన్ కోట రాజు, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చంద్రయ్య, మాజీ సర్పంచ్ బైరి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాయపడ్డ పాత్రికేయునికి పరామర్శ

కాటారం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త




కాటారం మండలంలోని ప్రతాపగిరి గ్రామ పంచాయతీకి చెందిన పాత్రికేయుడు మెండ మల్లేష్ ఇటీవలే అడవి పంది దాడిలో గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి హన్మకొండలోని ఓప్రయివేటు ఆసుపత్రికి ముందస్తుగా సమాచారం అందజేసి చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారు. కాగా శనివారం మర్రిపెల్లిలో మల్లేష్ ఇంటికి వెళ్లి నేరుగా నారాయణ రెడ్డి పరామర్శించి, ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. మాజీ సర్పంచ్‌లు, బిఆర్ఎస్ నాయకులు ఊర వెంకటేశ్వర రావు, దబ్బెట రాజేష్ తదితరులు ఉన్నారు.

## ఆలయ నిర్మాణానికి రూ.51,116 అందజేత

కాటారం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల భక్తాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి గారెపల్లి గ్రామానికి చెందిన కటుకు స్వరూప-రాజమల్లు రూ. 51,116లను విరాళంగా అందజేసినట్లు ఆలయ పునర్నిర్మాణ కమిటీ బాధ్యులు తెలిపారు. ఈసందర్భంగా కటుకు రాజమల్లు దంపతులను ఆలయ పునర్నిర్మాణ కమిటీ శాలువతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కొట్టె శ్రీహరి, కొట్టె ప్రభాకర్, కొట్టె జనర్ధాన్, కొట్టె శంకరయ్య, జక్కు మొగిలి, పసుల రాంచంద్రం, పసుల మొగిలి, గోనె శ్రీనివాస్, మంత్రి ప్రభాకర్, గౌరోజు చిన్న రామన్న తదితరులు పాల్గొన్నారు.



## విశ్వకర్మలకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

**-కాటారం మండల అధ్యక్షుడు వంగల దేవేంద్రా చారి డిమాండ్**

కాటారం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం విశ్వకర్మలకు ప్రత్యేక కార్పోరేషన్‌ను ఏర్పాటు చేసి ఆదుకోవాలని ఆల్ ఇండియా శ్రీవిరాట్ విశ్వకర్మ ఉమెన్ అండ్ యూత్ ఫెడరేషన్ కాటారం మండల అధ్యక్షుడు వంగల దేవేంద్రా చారి శనివారం డిమాండ్ చేశారు. విశ్వకర్మల సంక్షేమం కోసం ప్రధాని విశ్వకర్మ వికాస్ యోజన పథకాన్ని పార్లమెంటులో మొదటిసారిగా ప్రకటించడం పట్ల ప్రధాని మోడీ, ఆర్థిక మంత్రి సీతారామన్‌కు సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్‌లో వస్తున్న పరిణామాల దృష్ట్యా విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించి ఆదుకోవాలని కోరారు. విశ్వకర్మ విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసి రుణాలు అందించి ఆదుకోవాలని దేవేంద్రా చారి రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా వెంకటస్వామి

కాటారం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా కాటారం గ్రామానికి చెందిన కొండగోర్ల వెంకటస్వామి నియమితులైనట్లు శనివారం ప్రకటనలో వెల్లడించారు. ఈసందర్భంగా నియమాకానికి సహకరించిన బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్, బిఆర్ఎస్ మండల కమిటీకి, బిఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మార్కెట్ కమిటీ ఛైర్‌ఫర్సన్‌గా పెండ్యాల మమత

కాటారం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



కాటారం మార్కెట్ కమిటీ ఛైర్‌ఫర్సన్‌గా మహదేవపూర్‌కు చెందిన పెండ్యాల మమత-మనోహర్ నియమితులైనట్లు శనివారం ప్రకటనలో వెల్లడించారు. వైస్ ఛైర్మన్‌గా రాధారపు స్వామి, డైరెక్టర్‌లుగా అనుముల శంకర్, కొండగోర్ల వెంకటస్వామి, పెద్దింటి మల్లయ్య, కుమ్మరి జయలక్ష్మీ, గోనె ముకుందం, మందల లక్ష్మారెడ్డి, రేగొండ రాజేంద్ర ప్రసాద్, తుంగల సమ్మయ్య, ముదరుకొల్ల రవి, ఏనుకొండ రాజిరెడ్డి, నరహరి విజయ్ సాగర్, నడిపెల్లి బారతి, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి, ఏడిఏ మహదేవపూర్, కాటారం సర్పంచ్ తోట రాధమ్మలను డైరెక్టర్‌లుగా ఉన్నట్లు తెలిపారు. ఈసందర్భంగా మార్కెటింగ్ ఛైర్‌ఫర్సన్, డైరెక్టర్‌లుగా నియమితులైన వారందరికీ బిఆర్ఎస్ వర్గాలు, ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాష ఉపాధ్యాయులకు అవగాహన

పర్వతగిరి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

మండల కేంద్రం పర్వతగిరిలో పది మారిన ప్రశ్నాపత్రాలపై ప్రధానోపాధ్యాయులు ఎండి. జలీల్ అధ్యక్షతన నోడల్ ఆఫీసర్ లింగారెడ్డి, డీసీఈబీ కార్యదర్శి చెరుకు శ్రీధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు రోజుల సదస్సులో భాగంగా తొలిరోజు హెచ్ఎంలకు తెలుగు, ఇంగ్లీషు, హింది సబ్జెక్టుల ప్రశ్నపత్రాలపై వారికి వివరించారు. వార్షికల్లో లఘు ప్రశ్నలు, వ్యాసరూప లఘుప్రశ్నలు, పదజాలం, వ్యాకరణం వంటి పలు అంశాలపైన వారితో చర్చించి ప్రశ్నపత్రం రూపొందించడంపై పలు అశాలపై వివరించారు. ప్రశ్నపత్రాలు గతంలో మాదిరిగానే ఉండటం ఎంతో మంచిదని వారు సూచించారు. అంతే తప్పా విద్యార్థులకు ఇబ్బంది కరంగా ప్రశ్నపత్రాలు ఉండకూడదన్నారు. ఈ కార్యక్రమంలో బాష ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల భారిన యువత పడొద్దు

**-జూనియర్ సివిల్ జడ్జ్ రాంచందర్ రావు**

కాటారం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

యువత మాదకద్రవ్యాల బారిన పడి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని జయశంకర్ భూపాలపల్లి జిల్లా జూనియర్ జడ్జ్ ఎన్.రాంచందర్ రావు అన్నారు. శనివారం కాటారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈప్రాంతంలో ఎక్కువగా గంజాయి అనే కేసులు వస్తున్నాయని, వచ్చే వారు కూడా అతి తక్కువ వయస్సు గల వారేనని దీంతో వారి కుటుంబాలకు ఏవిధంగా కూడా ఉపయోగపడకుండా ఉంటారని తెలిపారు. ప్రభుత్వాలు నిషేధించిబడినటువంటి డ్రగ్స్‌కు యువత అలవాటు పడి తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోకుండా గంపెడశాతో



తల్లిదండ్రులు పెంచి పోషించి చిట్ట చివరికి ఇలాంటి చెడు అటవాటు భారిన పడి జీవితాన్ని నాశనం చేసుకోవడంతో కుటుంబాలు కుదేలు అయి రోడ్డున పడుతున్నాయని అన్నారు. ఈప్రాంతం మారుమూల ప్రాంతం, అటవీ గ్రామలు తదితర వసతులు వారికి అనుకూలంగా ఉండడం మూలంగా ఇలాంటివి అందుబాటులో జరుగుతున్నాయని అన్నారు. కావున తల్లిదండ్రుల వారి పెంపకం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, విద్య పట్ల శ్రద్ధగా ఉండేలా చూసుకోవాలన్నారు. కొంతమంది ఛైల్డ్ లేబర్‌లుగా పనులలోకి వెళ్లి వారు తమ జీవితాలను గుల్ల చేసుకోవడమే గాకుండా ఇతరుల జీవితాలను నాశనం చేస్తున్నారన్నారు. బాలకార్మికులు పనిలోకి వెళ్లడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. చట్టాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందన్నారు. బాల్య వివాహాల అడ్డుకట్టకు ప్రతి ఒక్కరూ పూనుకోవాలని తద్వారా వారికి అట్టి వివాహాల నుండి విముక్తి లభించి ప్రశాంతమైన జీవితాలను అనుభవించి మంచి భవిష్యత్తును ఎంచుకుంటారని సూచించారు. ఈసమావేశంలో వారితో పాటు కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి.శ్రీనివాస చారి, కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు, ఎస్ఐ సిహెచ్ శ్రీనివాస్, కాటారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక, కాటారం సర్పంచ్ తోట రాధమ్మ, ఎంపిపి పంతకాని సమ్మయ్య, ఎంపిటీసీలు తోట జనర్ధాన్, జాడీ మహేశ్వరి, మహేష్ రవీందర్ రావు పాల్గొన్నారు.

# వివిధ శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ 9 విజయవంతం

### జిల్లాలో 37 మంది బాల కార్మికుల విముక్తి

### జిల్లా ఎస్పీ జె సురేందర్‌రెడ్డి



**భూపాలపల్లి, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త**

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం జిల్లాలో విజయవంతం అయిందని, జిల్లాలో 37 మంది బాలకార్మికులకు విముక్తి కల్పించామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి అన్నారు. జనవరి 1 నుండి 31 వరకు ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంను జిల్లా వ్యాప్తంగా నిర్వహించగా ఇందులో భాగంగా 37 మంది బాల కార్మికులను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చి బాల కార్మికులుగా పెట్టుకున్న సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేయటం జరిగిందని ఎస్పీ పేర్కొన్నారు. ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం ఒక్కో సబ్ డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ, ముగ్గురు కానిస్టేబుల్స్ ప్రత్యేకంగా కేటాయించామని, జిల్లాలోని వివిధ శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమంను విజయవంతం చేశామని తెలిపారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించటం కోసం బాధ్యతయుతంగా కృషి చేయాలని సూచించారు. ఆపరేషన్ స్మైల్ విజయవంతం కావటానికి సహకరించిన రెవిన్యూ, ఇతర శాఖల అధికారులను అభినందించారు.

# మాకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు మాకే కావాలి

### మూడవ రోజుకు చేరిన జర్నలిస్టుల దీక్షలు



**భూపాలపల్లి, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త**

మాకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు మాకే కావాలని కోరుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులు చేపట్టిన నిరాహార దీక్షలు శనివారంకు మూడవ రోజుకు చేరాయి. 3వ రోజు చేపట్టిన దీక్షలకు టియుడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర కమిటీ నాయకులు గాడిపల్లి మధు, కంకణాల సంతోష్, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇంచార్జీ అంబాల చంద్రమౌళి, జిల్లా కన్వీనర్ గట్ల రాజన్న, నాయకులు నోముల శ్రీనివాస్, గాజుల బిక్షపతి, కాల్వ రాజేందర్, అంతడుపుల సురేష్, దొర్నాల రాజేందర్, ఇంజపల్లి ప్రవీణ్‌కుమార్, ఆరెపల్లి రాజు, దేవేందర్, బీఎస్పీ నాయకులు పొన్నం బిక్షపతి మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి మండలంగా కొనసాగిన సమయంలో 2013లో ప్రభుత్వం జర్నలిస్టులకు ఇంటి స్థలాలను అప్పటి తహసీల్దార్ కేటాయించటం జరిగిందని వెల్లడించారు. ఇందుకు భూపాలపల్లి ఎంఎల్‌ఏ గండ్ర వెంకటరమణారెడ్డి జర్నలిస్టుల స్థలాల కోసం అనుమతి ఇవ్వటం జరిగిందని అన్నారు. కాగా జిల్లా ఏర్పాటు అనంతరం కలెక్టర్ కార్యాలయం నిర్మాణం చేపట్టగా ఇతర నిర్మాణాల కోసం జర్నలిస్టుల పట్టాలను కలెక్టర్ రద్దు చేయటం జరిగిందని, నిబంధనల ప్రకారం జర్నలిస్టులకు పట్టాలు ఇవ్వగా తిరిగి కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో జర్నలిస్టులు చేపట్టే నిరసన ఆందోళన కార్యక్రమాలకు మద్దతుగా ఉంటామని వారు ప్రకటించారు. కలం వృత్తిని నమ్ముకొని బతుకుతున్న జర్నలిస్టులకు సంస్థలు ఎటువంటి వేతనాలు ఇవ్వనప్పటికి సమాజ సేవ కోసం పనిచేస్తున్న క్రమంలో ప్రభుత్వం నివేశన స్థలాలు ఇవ్వగా, జిల్లా కేంద్రం మూలంగా అట్టి స్థలాల రేట్లు పెరగటంతో కొంత మంది కన్నుపడి రద్దు చేయించటం కోసం ప్రయత్నం చేస్తున్నారని జర్నలిస్టులు ఆరోపించారు. ఆర్థికంగా వెనకబడిన జర్నలిస్టులకు ప్రభుత్వం తరపున చేయూత అందించాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా ఇచ్చిన ప్లాట్లను వెనక్కుతీసుకోవాలని కలెక్టర్ నిర్ణయం తీసుకోవటం సరికాదని, అట్టి నిర్ణయంను పరిశీలన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరం పరిశీలించిన చైర్‌పర్సన్

**భూపాలపల్లి, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త**



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 23వ వార్డు రాజీవ్‌నగర్‌లో శనివారం నిర్వహించిన కంటి వెలుగు శిబిరంను చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, కౌన్సిలర్ మేకల రజితమల్లేష్‌లు పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంను వార్డులోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం అందజేస్తున్న ఈ శిబిరంకు వచ్చి పరీక్షలు చేయించుకోని ఉచితంగా కంటి అద్దాలను పొందాలని కోరారు. 18 ఏళ్ల దాటిన వారందరూ ఆధార్‌కార్డుతో వచ్చి పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ ఒనపాకల రాజయ్య, బిఆర్ఎస్ నాయకులు ప్రేమ్, నవీన్, శ్రీకాంత్ పటేల్, ముద్దసాని కోంరయ్య, వెంకట్రాజం, పైడిపల్లి రమ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టాలు ఇచ్చే వరకు పోరాటం

### పట్టణంలో గుడిసె వాసుల

### భారీ ర్యాలీ, ధర్నా



**భూపాలపల్లి, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త**

భూపాలపల్లి పట్టణంలో శనివారం సీపీఐ ఆధ్వర్యంలో గుడిసె వాసులు తమకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమంకు వందలాది మంది పేదలు హాజరయ్యారు. పట్టణంలోని కారల్‌మార్క్స్‌కాలనీ నల్లచెరువు శిఖంలో వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో నాలుగు వేల మందితో పెద్ద ఎత్తున పట్టణంలో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అనంతరం తహసీల్దార్ ఎండి ఇక్బాల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సోతుకు ప్రవీణ్‌కుమార్, క్యాతరాజు సతీష్, కుడుదుల వెంకటేష్ మాట్లాడుతూ నిండు అసెంబ్లీ సాక్షిగా జీవో నెంబర్ 58 ప్రకారం పేదలకు భూములను పంచి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షలను అందజేస్తామని హామీ ఇవ్వటం జరిగిందని అన్నారు. అసెంబ్లీలో చేసిన ప్రకటన మేరకు గుడిసెలు వేసుకున్న ప్రతి ఒక్కరికి పట్టాలు ఇచ్చి ఇంటి నిర్మాణంకు నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇంత వరకు డబుల్ బెడ్ రూంలు నిర్మించి పేదలకు అందజేయకపోవటం వలన జిల్లా వ్యాప్తంగా భూపోరాటాలు చేయటం జరుగుతుందని అన్నారు. గత 11 రోజులుగా గుడిసె వాసులు భూపోరాటం చేస్తున్నారని, అధికార యంత్రాంగం స్పందించి పట్టాలు ఇవ్వాలని లేని పక్షంలో ఆందోళన, పోరాట కార్యక్రమంను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జడల రాజేశ్వరి, పంగ మహేందర్, పోతుల పవన్, జంపాల పవన్, బందారి రఘుపతి, తిరుపతి, శ్రీను, జోగేశ్వర్‌రావు, మెరుగు రమేష్, శ్రావణ్, పెంట రవి పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఈనెల 14న దండోరా మహా ధర్నాను విజయవంతం చేయాలి

**భూపాలపల్లి, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త**



ఈనెల 14లో ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ భూపాలపల్లి నియోజక వర్గ ఇంచార్జీ శీలపాక హరీష్ కోరారు. భూపాలపల్లి పట్టణంలో శనివారం పోస్టర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా హరీష్ మాట్లాడుతూ దళితబంధు పథకం కోసం ధరఖాస్తు చేసుకున్న దళితుల ఆత్మగౌరవం స్థానిక ఎంఎల్‌ఏల ముందు తాకట్టు పెట్టబడుతుందని అన్నారు. ఈ పథకంకు రాష్ట్ర స్థాయిలో నిజాయితి కలిగిన ఐఏఎస్ అధికారిని చైర్మన్‌గా నియమించి లబ్దిదారుల ఎంపిక క్షేత్ర స్థాయిలో ఎంపిడిఓ, కలెక్టర్‌ల సమక్షంలో జరగాలని కోరారు. ఇందు కోసం ప్రత్యేక పోర్టల్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్, ప్రధాన కార్యదర్శి పుల్ల సతీష్, శీలపాక సుమన్, అంతడుపుల రవిశంకర్, ఒంటేరు రాజేష్, రేణుకుంట్ల నరేష్, సాల్మన్‌రాజ్, బెద్దెల సందీప్, రేణుకుంట్ల శ్రవన్‌కుమార్, రాజ్‌కుమార్, డేవిడ్, భద్రయ్య, బిక్షపతి పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**జఫర్‌గడ్, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :**




మండలం లోని కూనూరు జడ్పీఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులై ఒకరోజు స్వయం పరిపాలన నిర్వహించారు. పదవ తరగతి చెందిన 24మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ప్రధానోపాధ్యాయురాలుగా బి.హరిత, డీఈఓగా మోడెం సాత్విక, ఉపాధ్యాయులుగా వరణ్‌తేజ, శ్రీజ, మనీస్, తేజస్వీ, శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు. అన్నితరగతులకు చెందిన పాఠ్యాంశాలను బోధిస్తూ పాఠశాలను చక్కగా నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు పర్వేజ్, ఎస్ఎంసీ చైర్మన్ ఎల్లాచారి, రాజిరెడ్డి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రమేష్‌బాబు, చంద్రమోహన్, రవి, రాజేందర్, స్వరూపరాణి, కరుణశ్రీ తదితరులు విద్యార్థుల ప్రదర్శనపట్ల సంతృప్తి వ్యక్తంచేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

**కొడకండ్ల, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :**



మండలంలోని బోడోనికుంట తండా బీఆర్ఎస్‌పార్టీ సర్పంచ్ బానోతు సోమాని సతీమణి కమల శనివారం తెల్లవారు జామున హైదరాబాద్‌లో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతు మృతిచెందారు. విషయం తెలుసుకున్న పార్టీ మండల అధ్యక్షుడు సిందె రామోజీ, మార్కెట్‌చైర్మన్ పేరం రాము, రాష్ట్ర ఈజీఎస్ కౌన్సిల్ సభ్యుడు అందెయాకయ్య, మండల సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పసునూరి మధుసూదన్ భౌతికకాయాన్ని సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండలపార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి సరిహద్దు దాటేనా ?

ప్రభాతవార్త ప్రతినిధి మహబూబాబాద్

గత కొద్దిరోజులుగా మాజీ యంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బిఆర్ఎస్ పై దిక్కార స్వరం వినిపించడమే గాక ఆత్మీయ సమ్మేళనం పేరుతో సమావేశాలు పెట్టి తనను నమ్ముకున్న వారిని ఏవిదంగా ఇబ్బంది పెడుతున్నారో అనే విషయాలను చెప్పడం ప్రజల మద్దతును తనకు అనుకూలంగా మల్చుకోవడం అందుకు అనుగుణంగా వేలాదిమందితో సమావేశాలు ఏర్పాటు దీనికి జనం నుండి కూడా బారిగా స్పందన వస్తున్నది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు అనేక సభలు సమావేశాలు ఏర్పాటుచేసి ప్రజల నాడిని అంచనా వేస్తూ తన మద్దతు దారులతో ముందుకు సాగుతున్న పొంగులేటి శుక్రవారం మహబూబాబాద్ జిల్లాలోని గార్ల బయ్యారం మండలాలో ని అనేక గ్రామాలకు వెళ్లి ప్రజలతో మమేకమై వారి బాదలను ఓపికగా వినడం ఇదే సమయంలో కొంత వారికి చేతోడువాదోడుగా నేనున్నా అంటూ భరోసాఇస్తూ అనారోగ్యానికి గురైనవారికి కొంత అర్థిక సహాయం అందజేస్తూ గ్రామాలకు కావాల్సిన మౌళిక వసతులు తెలుసుకోవడం చేశారు. అనేక గ్రామాలలోని ప్రజలు ఊరేగింపుగా గ్రామాలోకి తీసుకుని పోయి సమస్యలను విన్నవిస్తున్నారు. పొంగులేటితో కలిసి మాజీఎమ్మెల్యే జడ్‌పిచైర్మన్ కోరం కనకయ్య, గార్లజడ్‌పిటిసి, గార్ల యంపిపి లతో పాటు అనేకమంది సర్పంచులు మండల గ్రామ నాయకులు పొంగులేటితో కలిసి నడిచారు. అనంతరం ఏపార్టీ జెండా లేకుండా ఏపార్టీ బోర్డులేకుండా కేవలం పొంగులేటి, కోరం పేర్లతో క్యాంపు కార్యాలయం మొదటిసారిగా గార్లలో శుక్రవారం ప్రారంబించారు. బయ్యారం గార్ల మండలాలు మహబూబాబాద్ జిల్లాలో ఉన్నప్పటికి ఈ రెండు మండలాలు ఇల్లందు నియోజకవర్గంలో ఉండటంతో పొంగులేటి

### నా అబిమానులే నాకు దేవుళ్లు వారి నిర్ణయమే శిరోదార్యం.. పొంగులేటి

## పొంగులేటి కోరం పేరుతో క్యాంపు కార్యాలయాలు





కోరంలు ఈ మండలాలపై ప్రత్యేక దృష్టిపెట్టడమే గాక దాదాపు మెజార్టీ కార్యకర్తలను తమ వైపుగా మల్చుకోవడంలో ఇప్పటివరకు విజయవంతం అయ్యారనే చెప్పుకోవాలి .పొంగులేటి ఏ పార్టీలోకి పోతాడో తెలియదు కాని అయనను అదేవిదంగా కోరంను నమ్ముకొని జెండాలేదు పార్టీలే కాని వారి మద్దతుదారులుగానే ఉంటూ వారి వెంటే నడుస్తున్నారు. ఇల్లందు నియోజకవర్గానికి మహబూబాబాద్ జిల్లాలోని ఈ రెండు మండలాలు కీలకమైనవే ఈ మండలాలపై ప్రత్యేక శ్రద్ద పెట్టిన పొంగులేటి గార్లలోనే తన మొదటి క్యాంపు కార్యాలయం ప్రారంబించాడు. అంటే ఎంత ప్రాదాన్యత ఇచ్చాడో అర్థంచేసుకోవచ్చు. ఏ పార్టీలోకి పోవాలో అనేది ఇంకా నిర్ణయించుకోలేదని తాము నేరుగా తన అబిమానులను కలవడం ఆత్మీయ సమ్మేళనలు పెట్టి వారి అబిప్రాయాలను తీసుకుని అందుకు అనుగుణంగానే ఉంటుందని ఎందుకంటే నా అబిమానులే నాకు దేవుళ్లని వారిమాటే శిరోదార్యమని దానికి అనుగుణంగానే అడుగులు వేస్తానని చెప్పారు. ఇంకా సమయం ఉందని ప్రతి మండలంలో ఉన్న శీనన్న అబిమానులకు కలవడం అనే కార్యక్రమాలు చేపడుతున్నానని అట్లనే ప్రతి నియోజకవర్గంలో, ప్రతి మండలకేంద్రంలో క్యాంపు కార్యాలయాలు ఏర్పాటు చెయ్యడం అట్లనే సమావేశాలు ప్రజాబిప్రాయం తీసుకున్న తర్వాతనే ప్రకటిస్తామని ఇప్పుడు అంత తొందర లేదని స్పష్టం చేశాడు .అయితే పొంగులేటిని నమ్ముకున్న వారు మాత్రం ఎప్పుడు తన అబిప్రాయం ప్రకటించినా ఇబ్బందిలేదని అప్పట్టిదాక ఓపికతో పాటు ఏకార్యక్రమానికి సంబందించి పిలుపు ఇచ్చినా దానిని విజయవంతం చేస్తామని పొంగులేటిదారిలోనే తాము నడుస్తామని తన అబిమానులు స్పష్టం చేస్తున్నారు. ఇదే సమయంలో పొంగులేటి ఉమ్మడి ఖమ్మం జిల్లాకే పరిమితమై ఉంటాడా లేదంటే సరిహద్దుగా ఉన్న మానుకోట జిల్లాలోకి అడుగులు వేస్తాడా అనే చర్చకూడా సాగుతున్నది ఎందుకంటే రాజకీయాలలో కురువృద్దుడు ఉమ్మడి వరంగల్ జిల్లాలో గట్టి పట్టు ఉన్న నేత వరంగల్ యంపిగా, డోర్నకల్ ఎమ్మెల్యేగా 4సార్లు ప్రాతినిద్యం వహించిన రామసహాయం సురేందర్‌రెడ్డి మనవడికి పొంగులేటి కూతురును ఇచ్చి వివాహం చేసిన విషయం విదితమే .రామసహాయం సురేందర్‌రెడ్డి కనుక సానుకూలంగా స్పందిస్తే పొంగులేటి అడుగులు మానుకోట జిల్లా వైపుగా వచ్చే అవకాశం ఉంది. బయ్యారం గార్లమండలాల సరిహద్దులోఉన్న మున్నేరు దాటితే మానుకోట జిల్లానే, ఒక వేళ దాటివస్తే రాజకీయ సమీకరణలు మారుతాయి. అయితే పొంగులేటి ఉమ్మడి ఖమ్మంజిల్లాకే పరిమిత మవు తాడా లేదంటే సరిహద్దు జిల్లాలోకి అడుగులు వేస్తాడోలేదో చూడాలి.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు



## బొడ్రాయి పున:ప్రతిష్ట వద్ద భారీ బందోబస్తు



మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త:

ఈ నెల 1 నుండి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పాతబజార్ వేణుగోపాల స్వామి దేవాలయ సమీపంలో బొడ్రాయి పున:ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా నేటితో ముగియడం వలన భక్తులు బొడ్రాయి పున:ప్రతిష్ట వేడుకలకు భారీ సంఖ్యలో వచ్చే అవకాశాలు ఉండడంతో పోలీసు అధికారులు వేడుకల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటుచేస్తున్నట్లు మహబూబాబాద్ డిఎస్పీ పి. సదయ్య తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని వేడుకల వద్ద బొడ్రాయి గ్రామ దేవత ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీసు అధికారులతో ఆయన మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహిస్తూ ట్రాఫిక్ ఆంక్షలు తప్పక పాటించాలని సూచించారు.

**...... నేడు వాహనాల దారి మళ్లింపు**

మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చే వారు కాని వివిధ ప్రాంతాలకు వెళ్లే వారు ఇందులో ముఖ్యంగా శనిగపురం నుండి తాళ్లపూసపల్లి వెళ్లేవారు ముడుపుగల్, అయోధ్య గ్రామాల మీదుగా వెళ్లాలని, కురవి నుండి శనిగపురం వెళ్లేవారు నల్లెల, జంగిలిగొండ మీదుగా వెళ్లాలని, పెద్దతండ నుండి కురవి వెళ్లేవారు మొగిలిచర్ల, కురవి, సాలార్‌తండా మీదుగా వెళ్లాలని, జామండ్లపల్లి నుండి బయ్యారం వెళ్లేవారు ముత్యాలమ్మగూడెం మీదుగా వెళ్లాలని, ఈదులపూసపల్లి నుండి గూడూరు వెళ్లేవారు వేమ్నూరు, పెనుగొండ, అప్పరాజుపల్లి మీదుగా వెళ్లాలని, తాళ్లపూసపల్లి నుండి ఈదులపూసపల్లికి వెళ్లేవారు రంగాపురం గేటు, తెల్లబండ, వేమ్నూరు మీదుగా వెళ్లాలని, ఉదయం 9 గంటల నుండి 11:30 ని॥ల వరకు మహబూబాబాద్ పట్టణ పొలిమేరలోకి రాకూడదని వాహనదారులు, ప్రజలను కోరారు.

## జలాభిషేకం చేసిన అదనపు కలెక్టర్

మహబూబాబాద్, ప్రభాతవార్త:

ఈ నెల 1 నుండి మహబూబాబాద్ జిల్లా



కేంద్రంలోని మున్సిపాలిటీలో జరుగుతున్న బొడ్రాయి పున:ప్రతిష్ట వేడుకలను ఉత్సవ కమిటీ సభ్యులు వైభవంగా నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా శనివారం పట్టణంలో వేణుగోపాల స్వామి దేవాలయ సమీపంలో ఏర్పాటుచేసిన బొడ్రాయి గ్రామ దేవత పున:ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్



అభిలాష అభినవ్ రాగిబిందెతో జలాభిషేకం చేసి కుంకుమార్చనలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, డా॥ సీతామహాలక్ష్మి దంపతులతో పాటు ఎంపి మాలోత్ కవిత, బొడ్రాయి ఉత్సవ కమిటీ సభ్యులైన మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి దంపతులు, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, పర్కాల శ్రీనివాస్ రెడ్డి దంపతులు, మార్నేని వెంకన్న దంపతులు, ఎడ్ల వేణుమాధవ్, మాలె నాగేశ్వరరావు, కర్పూరపు గోపి, చిట్యాల జనార్ధన్, పిల్లి సుధాకర్, ఇతర పురప్రముఖులు ఈ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని భక్తులు పెద్ద ఎత్తున ఇంటికో రాగి బిందెలో నీళ్లు తీసుకొని వచ్చి బొడ్రాయి అమ్మవారికి అభిషేకం నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. దీంతో వేణుగోపాల స్వామి దేవాలయ ప్రాంతమంతా భక్తులతో కిటకిటలాడుతూ సందడిగా ఏర్పడింది. ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆధ్వర్యంలో డిఎస్పీ సదయ్య పర్యవేక్షణలో పోలీసు అధికారులు భారీ బందోబస్తు నిర్వహించారు. అలాగే నేడు బొడ్రాయి గ్రామదేవత పున:ప్రతిష్ట వేడుకలు ముగింపు సందర్భంగా పట్టణ శివారు ప్రాంతాలలో ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక బందోబస్తు చేపడుతున్నట్లు తెలిపారు.

..........

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన సామాజిక బాధ్యత

మహబూబాబాద్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త:

జిల్లా వ్యాప్తంగా జనవరి 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ స్మైల్ బృందాలు దాడులు నిర్వహించి నలభై మంది బాల కార్మికులకు విముక్తి కల్పించడం జరిగిందని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం రాష్ట్ర పోలీస్ శాఖ వివిధ శాఖల సహకారంతో ప్రతి సంవత్సరం రెండు సార్లు జనవరి, జులై నెలలో ఆపరేషన్ ముస్కాన్ వంటి కార్యక్రమాలను నిర్వహించి అనేకమంది బాల కార్మికులకు విముక్తి కల్పించారన్నారు. దానిలో భాగంగానే ఈ కార్యక్రమం చేపట్టటం జరిగిందని, ఇందులో 8 మంది అమ్మాయిలుండగా, 32 మంది బాలురు ఉన్నారని సిసిఎస్ ఇన్స్‌పెక్టర్ మోహన్ ఆధ్వర్యంలో ఆపరేషన్ స్మైల్ రెండు బృందాలు మహబూబాబాద్, తొర్రూరు సబ్ డివిజన్‌లలో బాల కార్మికులను గుర్తించి సిడబ్ల్యుసి, డిసిపిఓ వారికి అప్పగించడం జరిగిందన్నారు. అనంతరం పిల్లలను పిల్లల సంరక్షణ సంస్థ ముందు హాజరుపరిచి పిల్లలకు, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై 24 కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. బాల కార్మికులుగా పని చేసే 5 నుండి 14 సం॥ల లోపు ఉన్న పిల్లలను గుర్తించాలని జిల్లా వ్యాప్తంగా ఎక్కడైన బాల కార్మికులు కనబడితే వెంటనే 100, 1098కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

## ఎస్సీ కుటుంబాలకు పెరటి కోళ్ల పంపిణీ

### జెడ్పీటీసి బండి వెంకట్ రెడ్డి

కురవి, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త:

మండలంలోని గుండ్రాతిమడుగు గ్రామంలో గిరిజన స్త్రీ, శిశు సంక్షేమ శాఖామంత్రి సత్యవతి రాథోడ్ సహాయ సహకారాలతో పశు సంవర్ధక శాఖ తరపున ఎస్సీ లబ్ధిదారులకు పెరటి కోళ్లను, దాణా, పరికరాలను గ్రామ సర్పంచ్ జంగిలి హరిప్రసాద్ అధ్యక్షతన జెడ్పీటీసి బండి వెంకట్



రెడ్డి శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారి సుధాకర్, మండల పశు వైద్యాధికారులు రాంచందర్, రాజేష్, ఎంపీటీసి గుగులోతు జ్యోతి, కో ఆప్షన్ మెంబర్ యాకూబ్, రంజాన్, వార్డు సభ్యులు రాంబాబు, భవాని, వెంకట లక్ష్మి, జాఫర్, రాజు, వసంత, కార్యదర్శి రాము, బిఆర్ఎస్ నాయకులు బండి లక్ష్మారెడ్డి, నెహ్రూనాయక్, అనిల్ రెడ్డి, వెంకన్న, రమేష్, యూత్ సభ్యులు లక్ష్మణ్, విజయ్, నగేష్, సాధిక్, సంతోష్, లోకేష్, పాల్గొన్నారు.

## టిసిసి హాల్‌టికెట్లు ఆన్‌లైన్‌లో లభ్యం

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, 04,



ఈ నెల 11 నుండి 14వ తేది వరకు జరగనున్న టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు (టిసిసి) పరీక్షల హాల్‌టికెట్లు వెబ్‌సైట్లో పొందుపర్చినట్లు జిల్లా విద్యాశాఖాధికారి పి. రామారావు శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. డ్రాయింగ్ లోయర్, హయ్యర్, టైలరింగ్ లోయర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు వెబ్‌సైట్ ద్వారా హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. పూర్తి సమాచారం కోసం ఏసిజిఈ మందుల శ్రీరాములును చరవాణి ద్వారా సంప్రదించాలని కోరారు.

# ప్రజల పక్షాన నిలబడటం మేము చేసిన తప్పా

**-మా పాదయాత్రపై మళ్లీ దాడులు చేస్తున్నారు**

**-పర్వతగిరిలో మళ్ళీ సీన్ రిపీట్ చేయాలని చూశారు**

**-పాదయాత్ర కవరేజ్‌కి వచ్చిన మీడియాపై దాడులకు దిగారు**

**- వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**




పర్వతగిరి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

ప్రజల పక్షాన నిలబడటమే మేము చేసిన తప్పా పర్వతగిరి మండలంలో ప్రచారానికి వస్తే మళ్లీ సీన్ రివర్స్ చేసి రాళ్లదాడికి పాల్పడ్డారని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. పాదయాత్రలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగుతున్నామని ప్రభుత్వం ఇచ్చిన హామీలపై మోసం ఎందుకు చేశారని నిలదీస్తున్నామన్నారు. కేసిఆర్ మోసాలు చెప్పుకుంటూ పోతే తెల్లారుతుందన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మీద మేము చేసిన ఆరోపణలు ప్రజలు చేసినవే అన్నారు. ఈ ఎమ్మెల్యే ఏవన్ కాంట్రాక్టర్ అయ్యాడు అని చెప్పింది నిజం కాదా అన్నారు. ఈ ఎమ్మెల్యే భూములు ఇవ్వక పోతే థార్డ్ డిగ్రీ ప్రయోగిస్తాడు అనేది వాస్తవం కాదా అన్నారు. స్వయంగా మందకృష్ణ మాదిగ భూములు కూడా కబ్జా చేయబోయాడు అనేది వాస్తవం కాదా అన్నారు. సొంత పార్టీకి కౌన్సిలర్ ఈయన అవినీతిపై నిరసన చేశారు. అనేది వాస్తవం కాదా అన్నారు. మీరు ఎందుకు బుజాలు తడుముకుంటున్నారన్నారు. మీకు వాటాలు ఉన్నాయి. కాబట్టి ఇంతలా భయపడుతున్నారన్నారు. ప్రజల పక్షాన నిలబడాలనే సోయి మంత్రులకు, ఎమ్మెల్యేలకు ఉందన్నారు. ప్రజల కోసం పని చేస్తున్న ఎమ్మెల్యేలు ఎవరు లేరన్నారు. వేతికి చూసిన దొరకరన్నారు. పర్వతగిరి మంత్రి ఎర్రబెల్లి సొంత ఊరు అందుకే ఆయనను నిలదీశామన్నారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా సర్పంచ్ల పక్షాన ఏ రోజు నిలబడ్డారో చెప్పాలన్నారు. నిధులు ఇవ్వక సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. నిధులు ఇవ్వకపోగా ఫైనాన్స్ కమీషన్లు ఇచ్చిన నిధులు కూడా పక్కదారి పెట్టించారన్నారు. నిధులు ఇవ్వరు... పనులు చేయాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. బయట అప్పులు తెచ్చి మంగళసూత్రాలు తాకట్టు పెట్టి పనులు చేయిస్తున్నారన్నారు. నిధులు సమకూరక ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ఇదే మంత్రి వారి పక్షాన ఏనాడైనా నిలబడిందా అన్నారు. పంచాయతీలు నడపాలి అంటే వీరు సీసాలు అమ్ముకోవాలని చెప్పలేదా అన్నారు. ఎనిమిదేళ్ల ప్రతిపక్షాలు నిలదీయలేదు. అందరు అమ్ముడు పోయారన్నారు. మీడియా ప్రజలు ఏమైనా మాట్లాడితే దాడులు కేసులు తప్పవన్నారు. ఇవ్వాల వైఎస్ఆర్‌టీపీ మీ అక్రమాలు ఎత్తి చూపిస్తే తట్టుకోలేక పోయార న్నారు. ఇంతకాలం మీ ఆటలు సాగాయి ఇక సాగవన్నారు. మీకు దమ్ముంటే మంచి పాలను అందించండన్నారు.

# ఆదివాసీ గ్రామాన్ని ఖాళీ చేయించే హక్కు మీకెక్కడిది

**గ్రామాలను ఖాళీ చేయడానికేనా తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నది**

**సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య**



కొత్తగూడ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

గూడూరు మండలంలోని మట్టెవాడ పంచాయితీలోని దొరవారి తిమ్మాపురం గ్రామాన్ని ఖాళీ చేయాలని ఫారెస్టు, రెవెన్యూ అధికారులు ఒత్తిడి చేయడం అమానుషమని, గ్రామాలను ఖాళీ చేయడానికేనా తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నదీ, వంద సంవత్సరాలుగా అక్కడ జీవిస్తున్న వారిని వెళ్ళగొట్టే హక్కు ఎవరికి లేదని సి పి ఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. కొత్తగూడ మండల కేంద్రంలోని న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దొరవారి తిమ్మాపురం గ్రామానికి రహదారి సౌకర్యంతో సహా ఏలాంటి కనీస సౌకర్యాలు లేవని 75 ఏళ్ల స్వాతంత్ర్య పాలనలో కనీస అభివృద్ధికి నోచుకోని ఆదివాసీ గ్రామంగా మిగిలిందని అన్నారు. ఆదివాసీ రక్షణకు అభివృద్ధికి వున్న రాజ్యాంగ రక్షణలను, చట్టాలను తుంగలో తొక్కి వారికి నిలువ నీడ లేకుండా చేయటానికి చేసే కుట్రలను విడనాడాలని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ కుట్రలపై ఆదివాసీ ప్రజాప్రతినిధులు మౌనం వీడాలని ఆయన అన్నారు. ఇప్పటికైనా తిమ్మాపురం గ్రామానికి కనీస సౌకర్యాలు కల్పించి ఆ గ్రామాన్ని అభవృద్ధి చేయాలని అన్నారు. బలంవంతంగా ఖాళీ చేయించడానికి ప్రయత్నం చేస్తే ప్రతిఘటిస్తామన్నారు. మనుషుల బాగోగులను పట్టించుకోని మన ప్రభుత్వాలు అడవి జంతువుల రక్షణ గురించి ఆలోచించటం విడ్డూరంగా ఉందన్నారు. టైగర్ జోన్‌పేరుతో ఆదివాసీలను బజారున పడేసే దుర్మార్గపు చర్యలను ప్రజలంతా ఖండించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బూర్క వెంకటయ్య, పీఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆగబోయిన నర్సక్క, మాజీ ఎంపీటీసీ సమ్మక్క, ఏఐకెఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి యుగేందర్, మాజీ ఎంపీటీసి గజ్జి సోమయ్య, పార్టీ నాయకులు పిట్టల దేవేందర్, గట్టి సురేందర్, కల్తీ వెంకన్న, పీవైఎల్ మండల అధ్యక్షులు జిట్టబోయిన రామ చంద్రు, ఏఐకెఎంఎస్ మండల సహాయ కార్యదర్శి ఈసం నాగేశ్వర్ రావు, పూర్ణ చందర్, పసునూటి రాజమల్లు, ఐఎఫ్‌టియూ కొత్తగూడ ఏరియా కార్యదర్శి, గొగ్గల రాంబాబు, ఈసం జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబానికి పరామర్శ

**-సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాయం అందించిన సబ్‌రిజిస్ట్రార్ తస్లీమా**



ములుగురూరల్, ప్రభాతవార్త :ములుగు మండలం దేవగిరిపట్నం గ్రామానికి చెందిన మోలుగురి సరోజన ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న తస్లీమా శనివారం వెళ్ళి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. ఆమె మరణం బాధాకరమని మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఇలాంటి సందర్భంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబసభ్యులను తస్లీమా ఓదర్చారు. సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు అందించి సహృదయాన్ని చాటుకున్నారు. తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

# తొర్రూరు వార్త

## వరి పంటపై క్షేత్ర పరిశీలన

**నివారణ చర్యలు చేపట్టుకోవాలి**

**: శాస్త్రవేత్త క్రాంతి కుమార్**



నెల్లికుదురు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

ప్రస్తుతం చలితీవ్రత దృష్ట్యా రైతులు సాగుచేస్తున్న యాసంగి వరిపంటలో కాండం తొలిచే పరుగు ఉద్రుతి ఉద్రుతంగా ఉన్నందున తక్షణమే రైతులు నివారణ చర్యలు చేపట్టుకోవాలని శాస్త్రవేత్త క్రాంతి కుమార్ సూచించారు. శనివారం మండలంలోని మునిగలవీడు గ్రామంలో మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త క్రాంతి కుమార్‌తో మండల వ్యవసాయ అధికారి నెలకూర్తి రవీందర్‌రెడ్డి కలిసి రైతుల వరి పంటపై క్షేత్ర పరిశీలన చేశారు. ఈ సందర్భంగా రైతులకు వరి నాటిన రైతులు 15 నుండి 40రోజుల్లో పైరులో కార్బోఫ్యురాన్ 3జి 10 కిలోల గుళికలు లేదా కార్టు అఫ్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు లేదా క్లోరింట నిలిప్రోలు 4 కిలోలు ఎకరానికి 25 కేజిల పొడి ఇసుకలో కలిపి బురుద పదునులో వేసుకోవాలని పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ, మునిగలవీడు రైతు కోఆర్డీనేటర్ దేశబోయిన శ్రీశైలంతోపాటు రైతులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రధాత ముఖ్యమంత్రి కేసిఆర్ : సర్పంచ్‌ల ఫోరం

నెల్లికుదురు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

తెలంగాణ అభివృద్ధి ప్రధాత ముఖ్యమంత్రి కేసిఆర్ అని సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు బీరవెల్లి యాదగిరిరెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు బీముడు అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ....మండలంలోని 36గ్రామపంచాయతీలకు గాను ప్రత్యేక గ్రాంటు రూ.3కోట్ల 60లక్షలు మంజూరి చేసి నాయకుడు ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. ప్రతి గ్రామపంచాయతీ రూ.10లక్షల చొప్పున మంజూరి కావడంతో గ్రామాల్లో అభివృద్ధి పరుగెత్తనుందన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్‌తోపాటు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు బిక్కునాయక్, నరేష్, చిర్ర లక్ష్మిజనార్దన్‌రెడ్డి, నారాయణరెడ్డి, కొమ్ము అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలి

దంతాలపల్లి, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త



అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో భాషా పండితులుగా విధులు నిర్వహిస్తున్న వారిని గుర్తించి పదోన్నతులు కల్పించాలని భాషా పండితుల మండలాధ్యక్షులు ఎం. రాములు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రాజ్యాంగ నిర్మాత డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏళ్లతరబడి పదోన్నతులకు నోచుకోలేకపోతున్నారని పాఠశాలలో వెట్టిచాకిరి చేస్తూ ఎన్నో ఇబ్బందులు పడుతున్నామన్నారు. 2017లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ భాషా పండితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు జి. ఉమారాణి, పద్మావతి, తిరుమల, సుప్రీతి, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# గుండ్లవాగు చెక్‌డ్యాంపై నిర్లక్ష్యం

**నష్టపోతున్న ఆదివాసీ రైతులు**

**పట్టించుకోని అధికారులు**

గూడూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

వృథాగా పోతున్న నీటిని వడిసి పట్టి వ్యవసాయ సాగుకోసం వినియోగించుకునే లక్ష్యంతో నిర్మించిన చెక్‌డ్యాం శిథిలమై నిరుపయోగంగా మారిన పట్టించుకోని వైనం నెలకొని ఉంది. ఏజెన్సీ ప్రాంత రైతుల ప్రయోజనం క్రింద రెండు దశాబ్దాల క్రితం ఐఫాడ్ నిధులు వెచ్చించి అనేక చెరువులు, వాగులపై చెక్‌డ్యాంలు నిర్మించారు. వాటి వల్ల చాలా వరకు రైతులు సాగునీటి ప్రయోజనం పొందుతున్నప్పటికీ కొన్ని చోట్ల సదరు నిర్మాణాలు దెబ్బతిని పనిరాకుండా ఉన్న పరిస్థితుల్లో వాటికి మరమ్మతులు చేసి సౌకర్యాలను పునరుద్ధరించే దిశగా అధికారులు చర్యలు చేపట్టకపోవడం విచారకరం. మండలంలోని మట్టెవాడ శివారులోని దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్న దొరవారి తిమ్మాపురం రైతుల ప్రయోజనం కొరకు ఆ గ్రామ సమీపంలో ఉన్న గుండ్లవాగుపై ఐటిడిఎ ఆధ్వర్యంలో ఐఫాడ్ పథకం కింద ఇరవయ్యేళ్ల క్రితం చెక్‌డ్యాం నిర్మించారు. దీని వల్ల వాగు నీటిని నిల్వ చేసి ఆ గ్రామ రైతులకు చెందిన 40 ఎకరాల సాగుభూమిని సాగునీరందించే అవకాశం ఏర్పడింది. కొన్ని సంవత్సరాల పాటు ఈ చెక్‌డ్యాం రైతులకు ఉపయోగపడినప్పటికీ ఇటీవలి కొన్ని సంవత్సరాల క్రితం వాగు ఉధృతంగా ప్రవహించిన సమయంలో చెక్‌డ్యాం ఒక పక్క కూలి కొట్టుకుపోయింది. ఆ తర్వాత దానిని మరమ్మతులు చేపట్టి రైతులకు ఉపయోగపడే విధంగా చేయడంలో అధికారులు దృష్టి సారించలేకపోయారు. ప్రజా ప్రతినిధులు కూడా దీనిపై శ్రద్ధ చూపకపోవడంతో చెక్‌డ్యాం నిరుపయోగంగా మారిపోయింది. ప్రతి సంవత్సరం వాగు వచ్చిన సమయంలో యేటేటా కొంత ఈ చెక్‌డ్యాం కోతకు గురవుతున్నది. గ్రామానికి చెందిన ఎనిమిది మంది రైతులు తమ పంటపొలాల సాగుకు ఈ చెక్‌డ్యాం ప్రాంతంలోని నీటినే ఆయిల్ ఇంజన్లు, కరంటు మోటార్లు పెట్టుకొని ఉపయోగించుకునే వారని చెక్‌డ్యాం కూలిపోవడం వల్ల నీరు నిలిచే



పరిస్థితి లేక వాగు నీరు వృథాగా పోతున్నదని ఆ గ్రామ వార్డు సభ్యుడు పెనక దేవేందర్‌తో పాటు రైతులు వాపోతున్నారు. మరమ్మతులు చేపట్టాలని వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైన ఐటిడిఎ అధికారులు స్పందించి వెంటనే కూలిపోయిన ఈ చెక్‌డ్యాంకు మరమ్మతులు చేపట్టి ఉపయోగంలోకి తేవాలని ఆ గ్రామవాసులు కోరుతున్నారు.

# కోదండరామాలయంలో కాంగ్రెస్ పూజలు

**హాత్‌సేహాత్‌జోడో విజయవంతం కోసం ప్రార్థనలు**

గంగారం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టి వనదేవతల సమక్షం నుండి ప్రారంభిస్తున్న హాత్‌సేహాత్‌జోడో పాదయాత్ర విజయవంతం కావాలని గంగారం మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మొక్కుకున్నారు. ఈమేరకు మండలంలోని కోమట్లగూడెం గ్రామంలో ఉన్న కోదండరామాలయంలో వారు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా



టిపిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి, కార్యక్రమ మండల ఇంచార్జ్ చల్ల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఈనెల 6 నుండి హాత్‌సేహాత్‌జోడో పాదయాత్ర ప్రారంభిస్తున్నందున పార్టీ శ్రేణులంతా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మేడారంలోని సమ్మక్క, సారమ్మ తల్లుల సన్నిధి నుండి ప్రారంభమయ్యే ఈయాత్ర ద్వారా ప్రజలకు రాష్ట్రంలో కొనసాగుతున్న టిఆర్ఎస్ నియంత పాలన గురించి వివరించడంతో పాటు కెసిఆర్ కుటుంబం నుండి తెలంగాణను కాపాడుకోవాలనే పిలుపును ఇవ్వనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగిసిన చింతలగట్టు జాతర



**చివరిరోజు దర్శించుకున్న ఎంపిడిఓ**

గూడూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

నాలుగు రోజుల పాటు మండలంలోని వట్టెవాగు ప్రాంతంలో కొనసాగిన చింతలగట్టు సమ్మక్క, సారాలమ్మ జాతర శనివారం నాటితో ముగిసింది. జాతర ప్రారంభం నుండి వివిధ ప్రాంతాల నుండి పెద్దెత్తున తరలి వచ్చిన వనదేవతల భక్తులు ఆ తల్లులను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రధాన జాతర నిర్వహణ సందర్భంగా పలు ప్రాంతాల నుండి సమ్మక్క, సారాలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు, నాగులమ్మ దేవతలను గద్దెలకు తరలించే ప్రక్రియ ఈ మినీ జాతరలో ఉండనప్పటికీ జాతర సాంప్రదాయ రీతిలో వడ్డెలు నిర్వహించాల్సిన తంతునంతా కొనసాగించారు. మండలానికి చెందిన పలువురు అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు కూడా తల్లులను దర్శించుకొని మొక్కుకున్నారు. జాతర ముగింపు కారణంగా శనివారం భక్తుల సంఖ్య పలచబడింది. ఆరోజు సాయంత్రం వరకు జాతరలో వెలిసిన దుకాణాలను కూడా తొలిగించారు. గూడూరు ఎంపిడిఓ రోజారాణి శనివారం చింతలగట్టు జాతరను సందర్శించి వనదేవతలను దర్శించుకున్నారు. కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేసారు. మినీ జాతర విజయవంతం కావడం పట్ల జాతర కమిటి అధ్యక్షుడు పెనక నాగయ్య, పూజారుల కమిటి అధ్యక్షుడు దారం సిద్దులు ఆనందం వ్యక్తం చేసారు.

# మండలోజు సుధాకర్‌ను వరించిన గోల్డ్‌మెడల్

గార్ల, ఫిబ్రవరి4 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని విశ్వశాంతి విద్యాలయంలో పిఈటి ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మండలోజు సుధాకర్‌కు వెయిట్ లిఫ్టింగ్‌లో గోల్డ్‌మెడల్ వరించింది. హైదరాబాద్ ఎల్బీస్టేడియం ఈనెల2 నుండి 5వతేది వరకు నిర్వహిస్తున్న 5వనేషనల్ గేమ్స్‌లో గాను వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ లో ఆయన పాల్గొన్నారు. వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో 73కేజీ విభాగం నుండి 110కేజీల బరువును ఎత్తి సత్తాచాటి గోల్డ్‌మెడల్ సాధించారు. దోర్నకల్‌లో భారత్‌వీరా వ్యాయామశాల ద్వారా అనేకమంది యువతకు శిక్షణ ఇస్తు గురువుగా సేవలందిస్తున్నారని మిత్రులు, శ్రేయోభిలాషులు, ప్రముఖులు, విద్యార్థులు, విశ్వశాంతి విద్యాలయం కరస్పాండెంట్ వడ్లమూడి దుర్గాప్రసాద్, బీరవెల్లి సంజీవరెడ్డి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పి.రమేష్, బాలరాజు, మునీర్, శ్రీనివాస్, సుదీర్, విజయరాజ్, భాస్కర్, ఉపేందర్, రాంబాబు, రవికృష్ణ, మహిళా ఉపాధ్యాయులు, హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.






## అంబేడ్కర్ అందరివాడు

కేసముద్రం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



అంబేడ్కర్ అందరి వాడని, ఆయనను తక్కువ చేయాలనే కుట్రలు చేస్తే సహించేది లేదని అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మందుల కృష్ణమూర్తి అన్నారు. కేసముద్రంలో శనివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ రాజ్యాంగాలన్నింటిలో గొప్పదైన భారత రాజ్యాంగాన్ని రచించిన అంబేడ్కర్ మహానుభావుడని, అలాంటి మహనీయుడు దేశంలోని అన్ని వర్గాలకు చెందినవాడన్నారు. మండలానికి చెందిన కొంతమంది వ్యక్తులు అంబేడ్కర్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, ఆయన గురించి పూర్తిగా తెలియకుండా అర్థంలేని మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. అంబేడ్కర్ వాదాన్ని మండలంలో ముందుకు తీసుకువెళ్లే లక్ష్యంతో గ్రామాలలో అంబేడ్కర్‌యువజన సంఘాల కమిటీలను వేయడం జరుగుతుందన్నారు. ఆ తర్వాత మండల కమిటి ఏర్పాటు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ పొలెపాక నాగరాజు, చింతకుంట్ల వెంకన్న, వేల్పుగొండ ఆనంద్, తుంపిళ్ల వెంకన్న, అరుణ్‌కుమార్, జలేందర్, బాలునాయక్, యకాంబ్రం, ఆనందం, మదార్, ఏలీయా, రవి తదితరులు పాల్గొన్నారు,

## తపాలాశాఖకు బడ్జెట్‌లో పెద్దపీట

కేసముద్రం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో తపాలశాఖకు పెద్దపీట వేసిందని, అనేక ప్రోత్సాహకాలను కూడా ప్రకటించిందని నర్సంపేట పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.రమేష్ అన్నారు. కేసముద్రం తపాల కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖాతాదారులకు ఆర్థిక చేయూతనిచ్చేందుకు ఎప్పటికే అనేక పథకాల వడ్డీ రేట్లను భారీగా పెంచిన కేంద్ర ప్రభుత్వం తాజాగా డిపాజిట్ పరిమితులను భారీగా పెంచిందన్నారు. సీనియర్ సిటిజన్ సేవింగ్ స్కీం గరిష్ఠ పరిమితిని రూ.15 లక్షల నుండి రూ.30 లక్షలకు పెంపుదల చేస్తూ వడ్డీ శాతం 8శాతంగా నిర్ణయించిందన్నారు. నెలవారీ ఇన్‌కం స్కీంలో సింగిల్ ఖాతకు అత్యధిక పరిమితి రూ.4.5 లక్షల నుండి రూ.15 లక్షల వరకు పెంచడంతో పాటు వడ్డీ రేటును 6.7శాతంగా నిర్ణయించిందన్నారు. ఆడపిల్లల భవిశ్యత్ కోసం మహిళా బచత్ సమ్మాన్ యోజన అనే మరో కొత్త పథకాన్ని కూడా ప్రవేశపెట్టిందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు తపాలశాఖ ద్వారా అందే ఈ ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్‌పిఎం దారావత్ రాము, బిపిఎంలు పింగిలి మల్లయ్య, బొబ్బ శ్రీనివాసరెడ్డి, చందా గోపి, మంగిశెట్టి మల్లయ్య, శేషారెడ్డి, రవి, సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ వ్యాపారులపై పోలీసుల ఉక్కుపాదం

**- తొర్రూరు డిఎస్పీ రఘు**

మరిపెడ, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త:

అక్రమ వ్యాపారులపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారని తొర్రూరు డిఎస్పీ రఘు అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నమ్మదగిన సమాచారం మేరకు సిఐ సాగర్ ఆధ్వర్యంలో ఎస్సై పవన్ కుమార్ తన సిబ్బందితో మండలంలోని పురుషోత్తమాయగూడెం స్టేజి వద్ద ఒక చికెన్ సెంటర్‌లో 2 కేజీల గంజాయి ఉన్నట్లు సమాచారం రాగా తనిఖీ చేయగా గంజాయిని స్వాధీన పరుచుకొని అందుకు బాధ్యులైన ఖమ్మం జిల్లా, తిరుమలాయపాలెం మండలం, కుక్కల తండ, మేకల తండాకు చెందిన బానోత్ రమేష్, బానోత్ దుబ్లా, ఇస్లావత్ హన్మలను పట్టుకొని రిమాండుకు తరలించనున్నట్లు వారు తెలిపారు. చాకచక్యంగా గంజాయి నిందితులను పట్టుకున్న సిఐ సాగర్, ఎస్సైలు పవన్ కుమార్, సంతోష్, యూసెఫ్, పోలీసు సిబ్బందిని డిఎస్పీ రఘు అభినందించారు.

# యాసంగికి ముందస్తు ప్రణాళికకు సిద్దంగా ఉండాలి

**-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
ప్రస్తుత యాసంగి సీజన్ 2022-23 ముందస్తు ప్రణాళికకు ధాన్యం కొనుగోలుకు సంబంధించి అన్ని సిద్ధంగా ఉండాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తోకలిసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యాసంగి సీజన్ 2022-23మార్చి నెలలో ప్రారంభం కానున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు సిద్ధంగా ఉండాలని అన్నారు. గన్నీసంచులు, అకాల వర్షాల నేపథ్యంలో టార్ఫలిన్స్, కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించేందుకు వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని, ధాన్యంను భద్రపరిచేందుకు ఏర్పాటు చేయాలని, ఎలక్ట్రానిక్ కాంటాలు, వేయింగ్ మిషన్స్, మాచర్స్ మీటర్లు, ప్యాడీ క్లీనర్లు, ధాన్యం కొనుగోలు చేయు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సిద్ధంగా ఉంచు కోవాలని, ఈముందస్తు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గత రబీ సీజన్‌లో 199, ఖరీఫ్ సీజన్‌లో 177ధాన్యం కొనుగోలుసెంటర్లను ఏర్పాటు చేసినట్లు, ఈసారి 199సెంటర్ల ధాన్యంకొనుగోళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు, అవసరమైన చోట మరిన్ని కేంద్రాలను పెంచేందుకు సిద్ధంగా ఉండాలని సంబంధిత శాఖల సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డీసీఎస్‌వో ఎం.రోజారాణి, డిఎం మార్కెటింగ్ నాగేశ్వర శర్మ, డీఏవో వినోద్‌కుమార్, డీసీవో కిరణ్ కుమార్, డీఎం సంధ్యారాణి, ఏపీడీ నూరుద్దీన్, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## కుల సంఘాల భవనాల నిర్మాణానికి రూ.15 కోట్లు



**నర్సంపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**
కుల సంఘాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 15 కోట్లతో ఆయా సంఘాల నిరాణానికి నిధులు మంజూరి చేసి కృషి చేస్తోందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం నిధుల విడుదలకు సంబంధించిన ఆర్డర్ కాపీని మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు కోర్టు స్టే తెచ్చినప్పటికి, రెట్టిపు నిధులను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. నిధుల విడుదలకు సహకరించిన మంత్రి కేటిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గతంలో నర్సంపేట పర్యటనకు వచ్చిన రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి వర్యులు కేటిఆర్ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరిక మేరకు నర్సంపేట పట్టణంలోని కుల సంఘాల భవనాల నిర్మాణాల కోసం నిధులను మంజూరు చేస్తానని హామి ఆచ్చురు. ఇచ్చిన హామి మేరకు పట్టణంలో అడిగిన ప్రతి కుల సంఘానికి స్వంత భవనాన్ని నిర్మించడం కోసం జీవో నెంబర్ 44 ద్వారా రూ. 15 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగింది. పై నిధుల విడుదలకు సంబందించిన అర్డర్ కాపీని మున్సిపల్ శాఖ మాత్యులు కేటిఆర్ చేతుల మీదుగా హైదరాబాద్‌లో అందుకోవడం జరిగింది. గతంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోర్టుకు వెళ్లి స్టే తీసుకొచ్చి కుల సంఘ భవనాల నిర్మాణాలు ఆలస్యం కావడానికి కారకులయ్యారు. అయినప్పటికీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో తెలంగాణ రాష్ట్రం ప్రత్యేకంగా రెండింతల రెట్టింపు నిధులను కేటాయించింది. నర్సంపేట పట్టణ అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్దతో నిధులను మంజూరు చేసిన మంత్రి వర్యులకు ఎమ్మెల్యే పెద్ది ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కేటిఆర్‌తో పాటు జిల్లా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి



**దేవరుప్పుల, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :**
మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు భూమిపూజ చేశారు. అలాగే కామారెడ్డి గూడెం బస్టాండ్ పరిధిలో యువచైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రజలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన సామాజిక న్యాయవేదిక



**ములుగు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా ఎసీ ్ప గౌస్ ఆలంను సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు యేషబోయిన సాంబయ్య యాదవ్ ఆధ్వర్యంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీకి శాలువా కప్పి పూల బొకె అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సాంబయ్య యాదవ్ మాట్లాడుతూ జిల్లా ప్రజల సమస్యల సాధనలో ముందుండి న్యాయం కోసం, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార ్యక్రమంలో జిల్లా కలం కార్మిక వేదిక ములుగు జిల్లా అధ్యక్షులు నల్లబెల్లి సాంబయ్య పటేల్, సామాజిక ముస్లిం న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులు మహ్మద్ హస్మాన్, యాదవ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ కోరె రవి యాదవ్, సామాజిక రజక న్యాయ వేదిక ములుగు జిల్లా గోడెల్లి ఓదెలు తదితరులు ఉన్నారు.

## ప్రమాద బాధితులను పరామర్శించిన సీతక్క



**ములుగు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :**
గోవిందరావుపేట మండలం మొద్దుల గూడెం గ్రామానికి చెందిన 18 మంది కూలీలు ఆటోలో పనికి వెళ్తున్న క్రమంలో ప్రమాదం జరిగి 17 మందికి గాయాలు కాగా ఒకరు మృతి చెందారు. విషయం తెలుసుకున్న ములుగు ఎమ్మెల్యే సీతక్క ములుగు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామార్శించి మెరుగైన చికిత్స కోసం వైద్యులను ఆదేశించారు. ఆమె వెంట టీపీసీసీ సభ్యులు, ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, చెన్నోజు సూర్యనారాయణ, వర్కింగ్ ప్రసిడెంట్‌లు ఆకుతోట చంద్రమౌళి, బండి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి, నాయకులు పల్లె జయపాల్ రెడ్డి, మూడు వీరేష్, కొండం రవీందర్ రెడ్డి, ముషినపల్లి కుమార గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డిప్యూటీ మేయర్



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**
గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గం 13వ డివిజన్‌లోని డైమండ్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన వివాహం అనంతరం జరిగిన విందు కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నగర డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం మసూద్, ఉర్సు దర్గా పీఠాధిపతులు నవీద్ బాబా, ఒబేద్ బాబా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లీం మత గురువులు, పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ ఆర్థిక భరోసా



**మంగపేటరూరల్, ప్రభాతవార్త :**
మంగపేట మండలం నర్సింహాసాగర్ గ్రామపంచాయతీ నరేందర్‌రావుపేటలో ఇటీవల దమ్ము చక్రాల ట్రాక్టర్ తిరగబడిన ప్రమాదంలో మృతిచెందిన నిరుపేద కొడెం సత్యనారాయణ కుటుంబసభ్యులకు శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగరమేష్ ఆదేశాల మేరకు నర్సింహాసాగర్ శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ సభ్యులు బాధిత కుటుంబానికి దశదిన కర్మల నిమిత్తం 50 కేజీల బియ్యం, రూ.2500ల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో బోడ సతీష్ వట్టం శ్రీను, మెరుగు గణేష్, బోడ ప్రశాంత్, గొలుసుల సంతోష్, ఎం.డీ.పాషా, బోడ సాంబయ్య, కుంజా లింగయ్య, మెడ సాంబశివరావు, తాటి బన్ని, గూడెం శ్రీకాంత్, తాటి శ్రీరామ్, వట్టం నాగేష్, తడికల బ్రహ్మజీ, బోడ సందీప్, జోసెఫ్‌తంబి, గ్రామస్తులు పాల్గొన్నారు.